విశాఖపట్టణం
బుధవారం 17 డిసెంబర్ 2025

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 8 సంచిక: 318 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# చలి పంజా..!

### గజగజాలాడుతున్న తెలుగు రాష్ట్రాలు

### రానున్న రోజుల్లో మరింత తీవ్రత



(విశాఖపట్నం - జయజయహే)

తీవ్రమైన చలితో తెలుగు రాష్ట్రాలు వణికిపోతున్నాయి. తెలంగాణలో రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. తెలంగాణలో గత పదేళ్ల రికార్డులను బద్దలు కొడుతూ చలి తీవ్రత కొనసాగుతోంది. అటు ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఉష్ణోగ్రతలు ..మిగతా 2లో

# వాళ్ళు విజన్ లెస్ పీపుల్

### విజనరీ నేతను విమర్శించడమే వారి పని

### రాష్ట్ర అభివృద్ధికి మిస్సైల్స్ గా పనిచేస్తున్నాం

### ప్రపంచ సివిల్ ఏవియేషన్ వర్క్ ఫోర్స్ లో 25 శాతం తెలుగువారు ఉండాలనేది లక్ష్యం


### జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ప్రారంభ వేడుకలో మంత్రి నారా లోకేష్





(విశాఖపట్నం - జయజయహే)

జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఈ రోజు ఏపీలో మీరు చూస్తున్నది ఓ చరిత్ర. ప్రపంచ సివిల్ ఏవియేషన్ వర్క్ ఫోర్స్ లో 25 శాతం తెలుగువారు ఉండాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మాన్సాస్ ట్రస్ట్ సహకారంతో భోగాపురం సమీపం భీమిలి మండలం అన్నవరం వద్ద 136.63 ఎకరాల్లో జీఎంఆర్ సంస్థ అభివృద్ధి చేయనున్న జీఎంఆర్ మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ కు నేడు అంకురార్పణ జరిగింది. విశాఖ రాడిసన్ బ్లూ రిసార్ట్ లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో జీఎంఆర్- మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీ ప్రాజెక్టుకు సంబంధించిన అవగాహన ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్ట్ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. బీహార్ లో ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వెళ్లినప్పుడు చాలా మంది కేంద్ర, రాష్ట్ర ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అక్కడ ఓ ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లి పరిచయం చేసుకున్నాను. 18 నెలలుగా ఏపీలో ఏదో మ్యాజిక్ జరుగుతోందని, ఆ మ్యాజిక్ వెనుక సీక్రెట్ ఏంటని ఆయన అడిగారు. ఒకటి మిస్సైల్స్, రెండోది జీపీఎస్ అని నేను సమాధానం చెప్పారు. జీపీఎస్ అంటే వేదికపై ఉన్న అయ్యన్నపాత్రుడు, అశోక్ గజపతిరాజు లాంటి పెద్దలు. మిస్సైల్స్ కూడా వేదికపై ..మిగతా 7లో



# జగన్‌ది అరాచక పాలన

### రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు

### గంజాయి మాఫియా, రౌడీయిజంతో వైసీపీ పాలన

### ఆడబిడ్డల జోలికి వేస్తే సహించం

### ముఖ్యమంత్రి చంద్రబాబు వార్నింగ్

### కానిస్టేబుల్ నియామక పత్రాల అందజేత

(అమరావతి, జయజయహే)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో వైసీపీ గత ఐదేళ్ల పాలనలో రౌడీయిజం, అకృత్యాలు, తప్పుడు ప్రచారాలు జరిగాయని ఆరోపించారు. కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు ..మిగతా 2లో

# లగ్జరీ హోటల్‌గా..!



### రుషికొండ భవనాలు వినియోగించాలని యోచన

### నిర్వహణకు టాటా గ్రూపు, లీలా హోటల్స్ ఆసక్తి

### గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ వెల్లడి

( అమరావతి, జయజయహే)

విశాఖపట్నం రుషికొండపై నిర్మించిన వివాదాస్పద భవనాలను లగ్జరీ హోటల్‌గా మార్చేందుకు ప్రముఖ హాస్పిటాలిటీ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయి. టాటా ..మిగతా 2లో

# నో బెయిల్.. మళ్ళీ కస్టడీకి

### ఐ బొమ్మ రవికి కోర్టులో ఎదురుదెబ్బ

### 12 రోజుల కస్టడీకి ఓకే



2

# ధాన్యం సేకరణలో మైలురాయి

### 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం

### ఖరీఫ్ 2025-26 ధాన్యం సేకరణలో సరికొత్త చరిత్ర

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి




(విజయవాడ, జయజయహే)

ఈ ఏడాది ఖరీఫ్ 2025-26 సీజన్‌లో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ద్వారా డిసెంబర్ 16 నాటికి 2025 నాటికి రాష్ట్రవ్యాప్తంగా 3,96,854 మంది రైతుల నుండి రూ.5,938.20 కోట్ల విలువ గల 25.04 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించటం జరిగిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే చెప్పుకోదగ్గ మైలురాయిగా మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు 3,79,538 మంది రైతులకు ..మిగతా 2లో

# కొత్త సారథులు

### జిల్లాలకు కొత్త అధ్యక్షులు ఖరారు

### త్రిసభ్య కమిటీతో చంద్రబాబు కీలక చర్చ



(అమరావతి, జయజయహే)

తెలుగుదేశం పార్టీ అధిష్టానం జిల్లాల వారిగా పార్టీ కొత్త అధ్యక్షులను ప్రకటించేందుకు సిద్ధమైంది. ఇప్పటికే పేర్లను ఖరారు చేసిన అధిష్టానం.. మరికొద్ది సేపట్లో అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. చట్టసభలకు ఎన్నిక కాని వారు, నామినేటెడ్ పోస్టులు దక్కని వారు ఈ పదవులకు పోటీ పడ్డారు. అయితే, వీరిలో కొందరిని జిల్లా అధ్యక్షులుగా అధిష్టానం ఎంపిక చేసింది. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యేలకు, జిల్లా పార్టీ నేతలకు అధిష్టానం సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. పార్టీ కేంద్ర కార్యాలయంలో త్రిసభ్య కమిటీలతో జిల్లా పార్టీ కమిటీలపై ముఖ్యమంత్రి ..మిగతా 2లో



# సీబీఐ విచారణ చేయాలి

### జోజి నగర్ ఘటనలో నిజాలు నిగ్గు తేలాలి

### కూల్చివేతలపై బాబు, పవన్, లోకేశ్ లపై కేసు పెట్టాలి

### అధికార దుర్వినియోగంతో 42 కుటుంబాలని రోడ్డున పడేశారు

### వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ధ్వజం.. బాధిత కుటుంబాలకు పరామర్శ

(విజయవాడ, జయజయహే)

కూటమి ప్రభుత్వం పాలనపై మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంగళవారం భవానీపురం జోజి నగర్‌లో బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు పాలనపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలకు అన్యాయం చేస్తుందని, న్యాయస్థానంలో ఊరట ఉన్నప్పటికీ.. అధికార దుర్వినియోగంతో కూటమి ప్రభుత్వం 42 కుటుంబాలను అన్యాయంగా రోడ్డున పడేసిందని జగన్ అన్నారు.

25 సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం జరుగుతోంది. డిసెంబరు 31 వరకు సుప్రీంకోర్టు ఊరట ఇచ్చింది. అయినా, 42 కుటుంబాలను పోలీసులను అడ్డం పెట్టుకుని 200 మంది పోలీసులు వచ్చి నిర్దాక్షిణ్యంగా ఇల్లు కూల్చరు. పెద్దక సహకారంతోనే ..మిగతా 2లో

# ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్

### పిల్లల వయోపరిమితి లేకుండా శెలవులు

### సర్వీసులు ఎప్పుడైనా వినియోగించుకునే ఛాన్స్

(అమరావతి, జయజయహే)




ప్రభుత్వ ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్ వినియోగంపై మరింత సౌలభ్యం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. పిల్లల వయో పరిమితిని పూర్తిగా ఎత్తివేస్తూ, ఉద్యోగులు తమ సర్వీసు ముగిసే వరకు ఎప్పుడైనా ఈ సెలవును వినియోగించుకునే వీలుగా ఆర్థిక శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ మేరకు జీవో ఎంఎస్ ..మిగతా 2లో

# పనికని వెళ్లి తిరిగి రాలేదు....!

### భర్త ఆచూకీ కోసం భార్య కన్నీటి పర్యంతం
### విశాఖలో అదృశ్యమైన ముంచంగిపుట్టు వాసి
### దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**ముంచంగిపుట్టు, జయ జయహే :**





ఉపాధి కోసం నగరాన్నే నమ్ముకుని జీవిస్తున్న ఓ గిరిజన కుటుంబంలో విషాదం నెలకొంది. పనికి వెళతానని ఇంటి నుంచి బయలుదేరిన ఇంటి యజమాని అదృశ్యమవడంతో, ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది. తన భర్త ఆచూకీ కనుగొని తమను ఆదుకోవాలని భార్య కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. మంగళవారం భార్యతోపాటు కుటుంబ సభ్యులు స్థానిక విలేకరులను కలిసి తమ గోడుని విన్నవించుకున్నారు. ఆ వివరాల్లోకి వెళితే.... అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, బంగారమెట్ట పంచాయతీ, కించాయిపుట్టు గ్రామానికి చెందిన కుర్తాడి ప్రసాదు (45) తన భార్య డాలమ్మ మరియు ఇద్దరు పిల్లలతో కలిసి గత కొన్నేళ్లుగా విశాఖపట్నంలోని షీలా నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ప్రసాదు తాపీ మేస్త్రిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో గత నెల 28వ తేదీన (నవంబర్ 28) పనికి వెళతానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ప్రసాదు, రాత్రి అయినా ఇంటికి తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలోనూ, తెలిసిన వారి వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోయింది. భర్త అదృశ్యంపై డిసెంబర్ 4వ తేదీన విశాఖపట్నంలోని దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా నేటికీ తన భర్త ఆచూకీ లభ్యం కాలేదని ఆమె వాపోయారు. ఇంటి పెద్ద దిక్కు కనిపించకుండా పోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, దయచేసి ఎవరికైనా తన భర్త జాడ తెలిస్తే సమాచారం అందించి పుణ్యం కట్టుకోవాలని డాలమ్మ వేడుకుంటున్నారు.

**ఆచూకీ తెలిసిన వారు సంప్రదించాల్సిన వివరాలు:**

ఎవరైనా కుర్తాడి ప్రసాదును చూసినా, లేదా ఆచూకీ తెలిసినా దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌కు గానీ, కుటుంబ సభ్యులకు గానీ సమాచారం అందించగలరు.

# చలి పంజా..!

మొదటి పేజీ తరువాయి...

పడిపోతున్నాయి.. ముఖ్యంగా.. గత 2 రోజులుగా ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల.. ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయని.. దీంతో ఈ పరిస్థితి నెలకొందని వాతావరణ శాఖ చెబుతోంది. రాబోయే రోజుల్లో అతిశీతల గాలులతోపాటు పొగమంచు పెరిగే అవకాశం ఉందంటూ వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలోనే.. వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్ లో వచ్చే మూడు రోజుల వాతావరణ పరిస్థితులపై కీలక ప్రకటన చేసింది. చలి తీవ్రత పెరగడంతోపాటు.. పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

# కొత్త సారథులు

మొదటి పేజీ తరువాయి...

చంద్రబాబు చర్చించారు. తెలుగుదేశం జిల్లా పార్టీ అధ్యక్షులు దాదాపు ఖరారు చేశారు. ఏమైనా ఒకట్రెండు అభ్యంతరాలు ఉంటే పరిశీలించి తుది లిస్టును ఖరారుకు చంద్రబాబు ఆమోద ముద్ర వేశారు.

**విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం..**

తిరుపతి -పనబాక లక్ష్మీ
చిత్తూరు - షణ్ముగం
రాజంపేట - సుగవాసి ప్రసాద్
ఒంగోలు- ఉగ్ర నరసింహారెడ్డి
అనంతపురం- కాలవ శ్రీనివాసులు
హిందూపురం - ఎంఎస్ రాజు
నంద్యాల - ధర్మవరం సుబ్బారెడ్డి
విజయనగరం -కిమిడి నాగార్జున
బాపట్ల- సలగలరాజశేఖర్
పల్నాడు - కొమ్మాలపాటిశ్రీధర్
గుంటూరు - పిల్లి మాణిక్యాలరావు
ఎన్టీఆర్ - గద్దె అనూరాధ
కృష్ణ - వీరంకి గురుమూర్తి
ఏలూరు- బడేటి చంటి
పశ్చిమగోదావరి-రామరాజు
తూర్పుగోదావరి- బొడ్డు వెంకటరమణ చౌదరి
అంబేద్కర్ కోనసీమ - గుత్తుల సాయి
కాకినాడ- జ్యోతుల నవీన్
విశాఖ - చోడే పట్టాభిరాం
అనకాపల్లి - కోటిని బాలాజీ
కర్నూల్ - వహీద్
అనకాపల్లి - కోటిని బాలాజీ
అరకు - మోజోరు తేజోవతి
శ్రీకాకుళం- మూదలవలస రమేష్

# ధాన్యం సేకరణలో మైలురాయి

మొదటి పేజీ తరువాయి...

రూ.5,682.77 కోట్ల రూపాయలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగింది. మిగిలిన రూ.255.43 కోట్ల రూపాయలు తదుపరి బ్యాంకు బ్యాచ్ ప్రాసెస్‌లో రైతుల ఖాతాల్లో జమ చేయబడతాయని తెలిపారు. రైతులకు మద్దతు ధర అందించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా గోనె సంచులు, రవాణా వాహనాలు, టార్పాలిన్లు సమృద్ధిగా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రైతులు తమ ధాన్యం విక్రయంలో ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే, విజయవాడలోని ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెం: 1967 ను సంప్రదించవచ్చని, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల మేరకు 24 గంటల లోపు మద్దతు ధర పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3,500 ధాన్యం సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. దళారులను ఆశ్రయించి మద్దతు ధరకన్నా తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారానే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# లగ్జరీ హెూటల్‌గా..!



మొదటి పేజీ తరువాయి...

గ్రూప్‌కు చెందిన ఇండియన్ హెూటల్స్ కంపెనీ లిమిటెడ్ -తాజ్ (గ్రూప్) , లీలా ప్యాలెస్ హెూటల్స్ సహా లెమన్ ట్రీ, మహీంద్రా, మారియట్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి ముందుకు వచ్చాయి. అయితే హెూటల్ గా ఉపయోగించడానికి సాధ్యమా కాదా అన్నదానిపై కొన్ని అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు చర్చలు కొనసాగుతున్నాయి.

రుషికొండ భవనాలను లగ్జరీ హెూటల్‌గా అభివృద్ధి చేయాలని పలు ప్రముఖ హెూటల్ చైన్‌లు ప్రతిపాదనలు సమర్పించాయి. టాటా గ్రూప్ , లీలా ప్యాలెస్, లెమన్ ట్రీ, మహీంద్రా హాలిడేస్, మారియట్ వంటి సంస్థలు ఈ ప్రాజెక్టును చేపట్టడానికి ఆసక్తి వ్యక్తం చేశాయి. అయితే, ప్రాజెక్టు వాణిజ్య సాధ్యత, పర్యావరణ అనుమతులు, నిర్మాణ ఖర్చులు, మార్కెట్ డిమాండ్ వంటి అంశాలపై కొన్ని సంస్థలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ అంశాలపై ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నాయి. కొన్ని సంస్థలు పూర్తి స్థాయి లగ్జరీ రిసార్ట్‌గా మార్చాలని, మరికొన్ని మైస్ అంటే మీటింగ్స్, ఇన్‌సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని సూచిస్తున్నాయి.వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రుషికొండపై సుమారు రూ.450 కోట్లతో ఈ భవనాలు నిర్మించారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నిర్మాణం జరిగినా, పర్యావరణ ఉల్లంఘనలు, ధన దుర్వినియోగం ఆరోపణలతో వివాదాస్పదమయ్యాయి. 2024 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఈ భవనాల భవిష్యత్తుపై నిర్ణయం తీసుకోవడానికి ఆగస్టు 2025లో మంత్రుల బృందం ను ఏర్పాటు చేసింది. అక్టోబర్ 2025లో ప్రజల నుంచి, సంస్థల నుంచి సూచనలు కోరగా పలు ప్రతిపాదనలు వచ్చాయి. అందులో అంతర్జాతీయ కాన్సులేట్‌లు, పర్యాటక హబ్, వెడ్డింగ్ డెస్టినేషన్ వంటి ఐడియాలు ఇచ్చారు. ప్రస్తుతం భవనాలు ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధీనంలో ఉన్నాయి. వీటి కోసం భారీగా ఖర్చు పెట్టినందున దానికి తగ్గ ఆదాయం వచ్చేలా చూడాలని .. టూరిజంకు ఆర్థిక లాభం ఉండాలని మంత్రుల బృందం ప్రయత్నిస్తోంది.

# సీబీఐ విచారణ చేయాలి



మొదటి పేజీ తరువాయి...

ఇంత అకస్మాత్తుగా కూల్చారు. అధికార దుర్వినియోగం చేస్తూ అందరినీ రోడ్డు పాలు చేశారని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

2.17 ఎకరాలు.. రూ.150 కోట్లు విలువైన భూమి ఇది. ఇందులో ప్రయివేటు వారు ఎంటర్ అయ్యారు. 2016లో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించారు. ఫేక్ సొసైటీ ఏర్పాటు చేసి దోపిడీ చేశారు. జనసేన కార్పొరేటర్ అన్న కూడా ఇందులో భాగస్వామిగా ఉన్నారని జగన్ ఆరోపించారు. పోలీసులు అన్యాయస్తులకు మద్దతు ఇచ్చి ఇళ్ల కూల్చివేతకు సహకరించడం దారుణమని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.పేదలు 25 ఏళ్లుగా ఇక్కడే ఉంటున్నారు. అన్ని రకాల అనుమతులు ఇచ్చారు కూడా. బ్యాంకు రుణాలు కూడా వచ్చాయి. ఎన్నో ఏళ్లుగా ఈఎంఐలు కూడా కడుతున్నారు. స్థలం వేరే వారిది ఐతే అప్రూవల్ ఎలా ఇచ్చారు? అని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. కరెంటు, డ్రైన్స్ ఎలా ఇచ్చారు? బ్యాంకు లోన్లు ఎలా ఇచ్చారు? అన్నీ సవ్యంగా ఉన్నందునే ఇల్లు కట్టుకున్నారు. కొనుగోలు జరిగేటప్పుడు కూడా పేపర్లో అడ్వర్టైజ్మెంట్ కూడా ఇచ్చారు. ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. కానీ, ఇప్పుడు రూ.150 కోట్ల విలువైన స్థలం కబ్జా కోసం పేదలను రోడ్డున పడేశారని జగన్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం పేదలను పట్టించుకోదా? చంద్రబాబును మూడుసార్లు, లోకేశ్‌ను రెండు సార్లు కలిశారు. కానీ, వాళ్ల మనుషులే కుట్ర పన్ని పేదలను అన్యాయం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితే ఉంది. ఈ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలి. పేదలకు వత్తాసు పలకకపోగా ప్రభుత్వమే కోర్టుకు వెళ్లింది. వారి రుణాలను ప్రభుత్వమే తీర్చాలి. స్థలం ఇక్కడే ఇస్తారా? మరోచోట ఇస్తారా?. మేము అధికారంలోకి వచ్చాక ఈ ఘటనపై విచారణ జరిపిస్తాం. బాధితులకు న్యాయం చేస్తామని జగన్ మోహన్ రెడ్డి అన్నారు.



# జగన్‌ది అరాచక పాలన

మొదటి పేజీ తరువాయి...

నియామకపత్రాలు అందజేసే కార్యక్రమంలో పాల్గొన్నసీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పలు అంశాలపై ప్రసంగించారు. వైవేకానంద రెడ్డి మరణం గురించి మాట్లాడిన చంద్రబాబు, మొదట గుండెపోటుతో మరణించారని చీటి వచ్చినా, ఆయన కుమార్తె అనుమానం వ్యక్తం చేయడంతో పోస్ట్‌మార్టం చేయించామని చెప్పారు. కానీ సాయంత్రానికి డ్రామా మొదలై, తెల్లవారే సరికి సాక్షి పత్రికలో 'నారా వారి రక్త చరిత్ర' అని వార్త వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి తప్పుడు ప్రచారం లేకుండా నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఉంటే తాను ఎన్నికల్లో ఓడిపోయి ఉండేవాడిని కాదని చంద్రబాబు అన్నారు. అలిపిరి పేలుడు ఘటనను గుర్తు చేస్తూ, ఎస్పీని తన వెంట రానివ్వకుండా నేరస్థులను పట్టుకోమని చెప్పానని, తన డ్యూటీని మరచిపోలేదని చెప్పారు. 'నా ఆడబిడ్డల జోలికి వస్తే అదే రోజు వాళ్లకు ఆఖరి రోజు... కావాలంటే టెస్ట్ చేయండి, నా సంగతి చూపిస్తా' అంటూ కఠిన హెచ్చరిక చేశారు.అలాంటి తప్పుడు ప్రచారం లేకుండా నిందితులను వెంటనే అరెస్ట్ చేసి ఉంటే తాను ఎన్నికల్లో ఓడిపోయి ఉండేవాడిని కాదని చంద్రబాబు అన్నారు. అలిపిరి పేలుడు ఘటనను గుర్తు చేస్తూ, ఎస్పీని తన వెంట రానివ్వకుండా నేరస్థులను పట్టుకోమని చెప్పానని, తన డ్యూటీని మరచిపోలేదని చెప్పారు. 'నా ఆడబిడ్డల జోలికి వస్తే అదే రోజు వాళ్లకు ఆఖరి రోజు... కావాలంటే టెస్ట్ చేయండి, నా సంగతి చూపిస్తా' అంటూ కఠిన హెచ్చరిక చేశారు.రాష్ట్రంలో గంజాయిని డ్రోన్లతో గుర్తించి ఏజెన్సీల నుంచి తొలగించానని, ఒకప్పుడు రౌడీలను రాష్ట్రం నుంచి బయటకు పంపానని, ఇప్పుడు కూడా అదే కట్టుబాటుతో ఉన్నానని చంద్రబాబు చెప్పారు. ఇటీవల మరణించిన ఓ పాస్టర్ ఆక్సిడెంట్‌లో చనిపోయినా ప్రభుత్వం చంపిందని తప్పుడు ప్రచారం చేశారని, సీసీటీవీ ఫుటేజ్‌తో నిజం బయటపడిందని వివరించారు.వైఎస్ జగన్ ఐదేళ్ల పాలనలో 'లేడీ డాన్‌లు' తయారయ్యారని, మనుష్యులను చంపేశారని, రాష్ట్రం ఎంత పతనావస్థకు దిగజారిందో అనిపించిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సూచించారు.

# నో బెయిల్.. మళ్ళీ కస్టడీకి

### ఐ బొమ్మ రవికి కోర్టులో ఎదురుదెబ్బ
### 12 రోజుల కస్టడీకి ఒకే

**(హైదరాబాద్ - జయజయహే)**

తెలుగు సినీ పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగించేలా, కొత్త చిత్రాలు విడుదలైన వెంటనే ఐబొమ్మ, బప్పం వంటి 17 వెబ్‌సైట్స్ ద్వారా కోట్లు సంపాదించిన బోడపాటి రవి అలియాస్ ఐబొమ్మ రవి కి కోర్టు షాక్ ఇచ్చింది. ప్రస్తుతం రవి పోలీస్ కస్టడీ లో ఉన్నాడు. ఈ మధ్య ఆయన బేయిల్ కోసం పెట్టుకున్న అర్జీని కోర్టు తిరస్కరించింది. కాగా, ఈ పిటీషన్ పై నాంపల్లి కోర్టులో మంగళవారం మరోసారి విచారణ జరిగింది.

నేపథ్యంలో రవిని 12 రోజుల పాటు పోలీస్ కస్టడీకి తీసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఒక్కో కేసులో 3 రోజుల పాటు విచారించాలని తెలిపింది. ఈ లెక్కన ఐబొమ్మ రవిపై నాలుగు కేసులు ఉండగా.. మొత్తం 12 రోజుల పాటు విచారించనున్నట్లు తెలుస్తుంది. ఈ నెల 18 నుంచి విచారణ మొదలుకానుంది. ఈ కస్టడీ ద్వారా పోలీసులు ఐబొమ్మ రవికి సంబంధించిన వెబ్‌సైట్ కార్యాకలాపాలను పూర్తిగా ఛేదించి, పైరసీ నెట్‌వర్క్ ని పూర్తిగా క్లోజ్ చేసే పనిలో ఉన్నారు.

నాంపల్లి కోర్టులో కొనసాగిన విచారణలో రవి తరుపు లాయర్ శ్రీనాథ్ తమ వాదనలు వినిపించారు. రవిని రెండు సార్లు కస్టడీకి తీసుకున్నారని.. అతడిని ఇబ్బందులు పెడుతున్నారని కోర్టుకు తెలిపారు. మరోవైపు అతనికి బెయిల్ మంజూరు చేస్తే కేసును పక్కదారి పట్టించే అవకాశం ఉందని సైబర్ క్రైమ్ పోలీసులు అంటున్నారు. చిత్ర పరిశ్రమకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాడని.. ఐబొమ్మ రవిని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు నవంబర్ 14 అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

# ఉద్యోగులకు చైల్డ్ కేర్ లీవ్

మొదటి పేజీ తరువాయి...

నం.70ను డిసెంబర్ 15, 2025న జారీ చేశారు. ఈ ఉత్తర్వులతో మహిళా ఉద్యోగులతో పాటు ఒంటరి పురుష ఉద్యోగులు కూడా చైల్డ్ కేర్ లీవ్‌ను వినియోగించుకునే అవకాశం లభించింది. దివ్యాంగ పిల్లల సంరక్షణతో సహా పిల్లల పెంపకం, పరీక్షల సమయంలో సహాయం, అనారోగ్యం వంటి వివిధ సందర్భాల్లో ఈ సెలవును తీసుకునే వెసులుబాటు కల్పించారు. 80 రోజుల చైల్డ్ కేర్ లీవ్‌ను గరిష్టంగా 10 విడతల్లో వినియోగించుకునే అవకాశం ఉంది. ఈ సౌకర్యం ఇప్పుడు పిల్లల వయో పరిమితి లేకుండా ఉద్యోగుల మొత్తం సర్వీసు కాలంలో ఎప్పుడైనా అందుబాటులో ఉంటుంది. ఈ ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వచ్చాయని ప్రభుత్వం పేర్కొంది. 2016లో జీవో ఎంఎస్ నం.132 ద్వారా మహిళా ఉద్యోగులకు 60 రోజుల సీసీఎల్ అందుబాటులోకి వచ్చింది. 2022లో జీవో ఎంఎస్ నం.33 ద్వారా దీనిని 180 రోజులకు పెంచి, ఒంటరి పురుష ఉద్యోగులకు కూడా వర్తింపజేశారు. అదే ఏడాది జీవో ఎంఎస్ నం.199 ద్వారా గరిష్ట విడతల సంఖ్యను 10కి పెంచారు. 2024 మార్చి 16న జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ జారీ చేసిన జీవో ఎంఎస్ నం.36లో మహిళా ఉద్యోగులకు వయో పరిమితిని ఎత్తివేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దీనికి అనుగుణంగా ఆర్థిక శాఖ ఇప్పుడు సమగ్ర ఉత్తర్వులు విడుదల చేసింది. ఈ నిర్ణయంతో ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా మహిళలు మరింత ఉపశమనం పొందనున్నారు.

# ప్రేమబంధంలో అగ్నిజ్వాల

## (కట్నం మంటల్లో కాలిపోయిన ఓ అమాయక జీవితం)

(సి.హెచ్.ప్రతాప్)

ప్రేమ.. అది రెండు హృదయాలను కలిపే పవిత్ర బంధం అనుకున్నారు. 'నువ్వు లేనిదే నా జీవితం లేదు, ఈ నేలపై ఉన్నన్నినాళ్లు నీతోనే నా జీవితం' అంటూ చేసిన తీయని ప్రమాణాలు నమ్మింది. అతడి కళ్లలో కనిపించిన అప్యాయత శాశ్వతమని భావించింది ఆ యువతి. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుంది. కానీ ఆ నమ్మకమే ఆమె పాలిట శాపమైంది. ఆమె కన్న కలలను, ఆమె ఆశలను ఆ దుర్మార్గుడు.. అతడి కుటుంబం కలిసి కట్నం అనే అగ్నిజ్వాలలో దహించివేశారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను అతి కిరాతకంగా హత్య చేసి, ఆ మృతదేహాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నించిన ఈ దారుణ సంఘటన సమాజం తలదించుకునేలా చేసింది.

ఈ హృదయ విదారక ఘటన మహబూబాబాద్ మండలం కొమ్ముగూడెం తండాలో శనివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కొమ్ముగూడెం తండాకు చెందిన బానోతు స్వప్న(30), అదే తండాకు చెందిన బానోతు రామన్న పదిహేను ఏళ్ల కిందట ప్రేమించి, పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. కట్నం అడగకపోయినా, ఆమె తల్లిదండ్రులు తమ కుమార్తె సంతోషంగా ఉంటుందనే నమ్మకంతో మూడు లక్షల రూపాయల కట్నం ఇచ్చారు. అప్పటివరకు సంతోషంగా సాగిన జీవితం.. పెళ్లయిన కొన్నాళ్లకే పెడదోవ పట్టింది. ప్రేమతో పెళ్లి చేసుకున్న వాడే



ఆ మనసులోని ప్రేమను మరచి, కట్నం వేధింపులకు తెరలేపాడు.

అదనపు కట్నం కోసం భర్త రామన్న వేధింపులు పెరిగాయి. దీంతో స్వప్న తండ్రి అర్జున్ ఒక ఎకరం భూమిని కూడా వారికి ఇచ్చారు. అప్పుడు 'ఇకనుంచి ఇబ్బందులకు గురి చేయము' అని పెద్ద మనుషుల సమక్షంలో రామన్న అంగీకార పత్రం రాసిచ్చినా, వారి మనసు మారలేదు. భర్త రామన్నతో పాటు అత్తమామలు కిషన్, బుజ్జీ, మరిది నవీన్ ఆమెను తరచూ కొడుతూ, ఇబ్బందులకు గురిచేయడం కొనసాగించారు. మూడ్రోజుల కిందట మరింత అదనపు కట్నం తేవాలంటూ కొట్టడం మొదలుపెట్టారు. ఇంటి విషయాలను బయటి వారికి చెప్పకుండా బెదిరించి, రేకుల గదిలో బంధించారు. ఆ మరుసటి రోజు రాత్రి నలుగురు కలిసి స్వప్నను తీవ్రంగా కొట్టి హత్య చేశారు.

హత్య చేసిన తర్వాత కూడా వారిలో కించిత్ పశ్చాత్తాపం లేదు. తాము చంపినట్లు అనుమానం రాకుండా ఉండేందుకు మృతదేహాన్ని ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు నటించి, ఆ తర్వాత ఇంటికి తీసుకువచ్చారు. దారుణంగా, మృతదేహం నోట్లో పురుగుల మందు పోసి స్వప్న ఆత్మహత్య చేసుకున్నట్లుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. తమ కూతురు ఆత్మహత్య చేసుకోలేదని తెలుసుకున్న యువతి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితుల ఇంట్లో ఉన్న సామగ్రిని ధ్వంసం చేసి, రామన్నను స్థానికుల సాయంతో చితకబాదారు. దీంతో అతడి తల్లిదండ్రులు, సోదరుడు అక్కడి నుండి పరారయ్యారు. మృతురాలి తండ్రి అర్జున్ ఫిర్యాదు మేరకు నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసారు.

రామన్న- స్వప్నలకు ముగ్గురు పసి పిల్లలున్నారు. వారిలో పెద్ద కుమార్తె దివ్యాంగురాలు. నలుగురితో కలిసి ఆడుకోవాల్సిన పసివాళ్లు ఇప్పుడు అమ్మను కోల్పోయి అనాథలయ్యారు. 'తీవ్రగాయాలతో ఏడ్చినా కూడా వదలకుండా అమ్మను కొట్టారు' అని నాలుగేళ్ల చిన్నారి దక్షిత చెప్పిన మాటలు అక్కడి వారిని కంటతడి పెట్టించాయి. కట్నం దురాశ కారణంగా ఒక తల్లిని, ఒక భార్యను బలి తీసుకున్న ఈ ఘటనకు బాధ్యులైన వారికి కఠిన శిక్ష పడాలని యావత్ సమాజం కోరుకుంటోంది.



## ఈనెల 19న సోగ్గాడు రీ రిలీజ్.. స్వర్ణోత్సవ వేడుకలు

### భీమవరంలో స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్ ఆవిష్కరణ

భీమవరం (జయ జయహే)

సోగ్గాడు చిత్రం 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల 19న హైదరాబాద్లో స్వర్ణోత్సవ వేడుకను నిర్వహించనున్నట్లు వెంకట్రామ థియేటర్ ప్రొపెటర్ గన్నాబత్తుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భీమవరం వెంకట్రామ థియేటర్ కాన్ఫరెన్స్ హాల్లో స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్ ను ఆవిష్కరించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ అదే రోజు ఈ చిత్రాన్ని కూడా రీ రిలీజ్ చేయడం అభినందనీయమన్నారు. 1975లో విడుదలైన 'సోగ్గాడు' చిత్రం ఎంతో పెద్ద విజయాన్ని అందించిందని అన్నారు. అఖిల భారత శోభన్ బాబు సేవా సమితి సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈనెల 19న నాటికి శోభన్ బాబు నటించిన సోగ్గాడు చిత్రం 50 వసంతాలు పూర్తి చేసుకుంటుందని, 50 వసంతాల ఉత్సవాలను అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, అభిమానులందరూ తరలిరావాలన్నారు. బొండా రాంబాబు మాట్లాడుతూ వెంకట్రామా దియేటర్ లో సోగ్గాడు ఆరోజులలో ఘనవిజయం సాధించింది అన్నారు కార్యక్రమం లోఅడ్డాల సత్యనారాయణ, లోయ బెనర్జీ, పెదపాటి రాజబాబు, కారుమూరి భాస్కరరావు, పాల్గొన్నారు



## పదవీ విరమణ సిబ్బందికి సన్మానం

అగనంపూడి (జయ జయహే)

అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో రెండు దశాబ్దాలుగా ఐసిటిసి విభాగంలో టెక్నీషియన్ గా పనిచేసిన జె కళావతి ఆసుపత్రిలో శానిటరీ వర్కర్స్ గా పనిచేసిన తోకాడ వరాలమ్మ చిక్కాల దేవుడమ్మ ఉద్యోగ విరమణ చేయడం పట్ల ఆసుపత్రి సూపర్డెంట్ పి గోపికృష్ణ మరియు డాక్టర్స్ స్టాఫ్ ఘనంగా సన్మానం చేసారు. క్రమశిక్షణ అంకితభావంతో మెరుగైన సేవలు అందించి రోగుల్ని సంతృప్తికరమైన సేవలు అందించారని కొనియాడారు. ఈవో డి రవిరాజ్ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్స్ ప్రమీల సంతోషి రూప నర్సింగ్ సూపర్డెంట్ హేమ లక్ష్మి స్థానిక ప్రజల సంఘాలు నాయకులు బలిరెడ్డి సత్యనారాయణ కడిమి హనుమంతరావు కేజే నాయుడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డొక్కా రమేష్ కోసూరి తాతారావు మరియు డాక్టర్స్ నర్సులు స్టాప్ పాల్గొన్నారు.



## రావణాపల్లి సచివాలయంను తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస్

కొయ్యురు( జయ జయహే )న్యూస్ డిసెంబర్ 17

అల్లూరి జిల్లా,కొయ్యూరు మండలం డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాస్ మంగళవారం రావణాపల్లి గ్రామ సచివాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా సచివాలయంలోని సిబ్బంది హాజరు పట్టిక,మూమెంట్ రిజిస్టర్తో పాటు ఇతర ముఖ్య రిజిస్టర్లను పరిశీలించారు.సచివాలయ ఉద్యోగులు అందరూ విధుల్లో సమయపాలన తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అలాగే ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు ప్రజలకు ఎలాంటి ఆలస్యం లేకుండా సకాలంలో అందేలా చూడాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు.

# ఏసుక్రీస్తు బోధనలు ఆచరించాలి

### క్రిస్మస్ వేడుకల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపు

విజయవాడ డిసెంబర్ 16( జయ జయహే)

శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం విశిష్టతలను చాటుతూ ఏసుక్రీస్తు బోధించిన సూక్తులను ప్రజలందరూ ఆచరించాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. మంగళవారం విజయవాడలో దహించు అగ్ని ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా మంత్రి ఫరూక్ హాజరయ్యారు. దాదాపు 1000 మంది కి పైగా హాజరైన పాస్టర్ల ను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. క్రైస్తవ సోదర



సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలను మంత్రి తెలిపారు.ఏసు క్రీస్తు బోధించిన శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి విలువలు ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. దైవ సందేశాన్ని ప్రజలకు చేరవేయడంతో పాటు, సామాజిక సేవ, పేదలకు సహాయం చేయడంలో పాస్టర్లు ముందుంటున్నారని



పేర్కొన్నారు. రాష్ట్రంలో క్రైస్తవుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక పథకాలను అమలు చేస్తున్నారని, కూటమి ప్రభుత్వం నేతృత్వంలో పాస్టర్లకు గౌరవ వేతనాలు అందించడం జరుగుతున్నదన్నారు.మంత్రి ఫరూక్ ను దహించు అగ్ని మినిస్ట్రీస్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.



## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గర్భిణీలు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ

గోకవరం జయ జయహే ప్రతినిధి

విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సిబ్బంది వీరబాబు, ప్రకాష్ గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదు అనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు.






## ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రముఖులకు ఆహ్వానం

భద్రాచలం (జయ జయహే)

భద్రాచలం డిగ్రీ కాలేజి విశ్రాంత ప్రిన్సిపాల్, తెలంగాణా తొలిదశ పోరాటయోధులు తిప్పన సిద్ధులు మాస్టారు మరియు ప్రముఖ పారిశ్రామికవేత్త ఐటీసి కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్ లక్ష్మీ దంపతులను 3వ తెలుగు ప్రపంచ తెలుగు మహా సభలకు ఆహ్వానించిన చిట్టే లలిత.



## మూడవ ప్రపంచ తెలుగు మహా సభలకు గోవా గవర్నర్

### డా.గజల్ శ్రీనివాస్, అధ్యక్షులు, ఆంధ్ర సారస్వత పరిషత్తు

హైదరాబాద్: జయ జయహే

ఆంధ్ర సారస్వత పరిషత్ , ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 2026 జనవరి 3 నుండి 5వ తేదీవరకు గుంటూరులోని అమరావతి శ్రీ సత్య సాయి స్పిరచువల్ సిటీ ప్రాంగణం, ఏటుకూరు ( హైవే) లో శ్రీ నందమూరి తారకరామారావు వేదిక పై నిర్వహించే 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు 5 జనవరి 2026 ఉదయం 10 గంటలకు జరిగే "ఆంధ్ర వైభవం " కార్యక్రమానికి గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు విచ్చేయనున్నారని, వారిని విజయనగరం స్వగృహంలో కలసి ధన్యవాదాలు తెలియజేసినట్లు డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు .



## ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రభుత్వ విప్‌కు ఆహ్వానం

తాడేపల్లిగూడెం (జయ జయహే)

ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ను ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జనవరిలో జరగబోయే 3వ ప్రపంచ మహా సభలకు ఆహ్వానించిన కొల్లి రమావతి, గట్టిం మాణిక్యాలరావు .

For a pure tomorrow.. జయహో



## ప్రపంచ తెలుగు మహాసభలకు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యేకు ఆహ్వానం

తాడేపల్లిగూడెం (జయ జయహో)

**ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ మరియు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బాలరామ కృష్ణ ను ఆంధ్ర సారస్వత పరిషత్తు అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జనవరిలో జరగబోయే 3వ ప్రపంచ మహా సభలకు ఆహ్వానించిన కొల్లి రమావతి, గట్టిం మాణిక్యాలరావు .మరియు విశ్వ సాహితీ కళావేదిక టీం**



# సంచలనం సృష్టిస్తున్న ఆవళ్కొప్పం (నేను ఆమెతో ఉన్నాను) నినాదం

(సి.హెచ్.ప్రతాప్)

**నిజమైన ధైర్యం అంటే గాయాన్ని దాచుకోవడం కాదు ఆ గాయాన్ని సమాజంలోని అన్యాయానికి ఎదురుగా నిలబెట్టే ఆయుధంగా మార్చుకోవడం. వ్యక్తి పరాజయం పాలైనట్టు కనిపించినా, సంఘీభావం అనే శక్తి ఎప్పుడూ ఓడదు. అదే శక్తి న్యాయానికి దారి చూపే వెలుగురేఖగా మారుతుంది.**

మలయాళ చిత్ర పరిశ్రమను కుదిపేసిన సంచలన కేసులో, ఐదేళ్ల సుదీర్ఘ న్యాయపోరాటం అనంతరం ఎర్నాకుళం జిల్లా మరియు సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పు దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. 2017లో ఒక మహిళా నటిని కిడ్నాప్ చేసి లైంగిక దాడికి పాల్పడిన ఈ ఘటన, కేవలం ఒక నేర సంఘటనగా కాకుండా సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న వ్యవస్థాగత దమనానికి ప్రతీకగా మారింది. ప్రధాన నిందితుడు పల్సర్ సునితో పాటు మొదటి ఆరుగురు నిందితులను గ్యాంగ్‌రేప్, అక్రమ నిర్బంధం, సాక్ష్యాల ధ్వంసం, అశ్లీల చిత్రాల చిత్రీకరణ వంటి తీవ్రమైన నేరాలలో కోర్టు దోషులుగా తేల్చింది. అయితే, ఈ నేరానికి సూత్రధారిగా ఆరోపణలు ఎదుర్కొన్న ప్రముఖ నటుడు దిలీప్‌తో సహా మరికొందరిని నిర్దోషులుగా ప్రకటించడం అనేక ప్రశ్నలకు తావిచ్చింది.

ఈ తీర్పు కొంతమందికి నిరాశను మిగిల్చినప్పటికీ, బాధితురాలికి అండగా నిలిచిన వర్గాలు వెనక్కి తగ్గలేదు. "ఆవళ్కొప్పం – నేను ఆమెతో ఉన్నాను" అనే నినాదం మరోసారి ప్రతిధ్వనించింది. ఈ నినాదం ఒక వ్యక్తి పట్ల మద్దతు మాత్రమే కాదుబీ మహిళలపై జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకంగా సమాజం ప్రకటించిన నైతిక స్థానం.

2017లో బాధితురాలు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించిన క్షణం నుంచే, ఆమెకు లభించిన ఈ సంఘీభావమే ఈ కేసుపై కమ్ముకున్న చీకటిలో ఆశాకిరణంగా నిలిచింది. పరిశ్రమలో పాతుకుపోయిన మౌన సంస్కృతిని చెరిపివేయడంలో ఇది కీలక పాత్ర పోషించింది. తన గోప్యతా హక్కును కాపాడుకుంటూనే, 2022లో సామాజిక మాధ్యమాల ద్వారా తనకు లభించిన



మద్దతే తన బలమని ఆమె ప్రకటించడం, ఈ పోరాటానికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.

ఈ సంఘటన నేపథ్యంగానే 'ఉమెన్ ఇన్ సినిమా కలెక్టివ్' ఏర్పడి, మలయాళ చిత్ర పరిశ్రమలో వేధింపులు, బెదిరింపుల సంస్కృతిపై దృష్టి సారించింది. వారి నిరంతర ఒత్తిడి ఫలితంగా జస్టిస్ కె. హేమ నేతృత్వంలో ఏర్పడిన కమిటీ నివేదిక, సినీ రంగంలోని దారుణ వాస్తవాలను బట్టబయలు చేసింది. మహిళల నుంచి లైంగిక లంచాలు కోరడం, కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించకపోవడం వంటి విషయాలు, పరిశ్రమలోని లింగ వివక్ష ఎంత లోతుగా ఉందో స్పష్టంచేశాయి.

ఈ నివేదిక ప్రభావంతో మరిన్ని మహిళలు ముందుకు వచ్చి తమ అనుభవాలను వెల్లడించడానికి ధైర్యం చేశారు. అదే సమయంలో, కేరళ హైకోర్టు ఆదేశాల మేరకు సినీ సెట్‌లను 'కార్యాలయంలో లైంగిక వేధింపుల నిరోధక చట్టం' పరిధిలోకి తీసుకురావడం ఒక కీలక మలుపుగా నిలిచింది. ఇది మహిళా ఉద్యోగులకు చట్టపరమైన భద్రతను కల్పించిన చారిత్రక నిర్ణయం.

ట్రయల్ కోర్టు తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం అప్పీల్ చేయనున్నట్లు ప్రకటించడం వల్ల న్యాయపోరాటం ఇంకా కొనసాగనుంది. అయితే, ఈ వ్యవహారం భారతీయ సినీ రంగంలో అధికార అహంకారం, లింగ వివక్ష ఆధారంగా నిర్మితమైన శక్తి సమీకరణాల్లోని లోపాలను బహిర్గతం చేసింది. ఇకపై వాటిని విస్మరించడం సాధ్యం కాదు.

ఈ పోరాటం ఒక మహిళకు జరిగిన అన్యాయానికి పరిమితం కాదు. ఇది మొత్తం వ్యవస్థపై ప్రశ్నార్థకం. బాధితురాలి ధైర్యం వృథా కాకూడదు. "ఆవళ్కొప్పం" అనే సంఘీభావ సందేశం, భారతీయ సినీ పరిశ్రమలో మహిళా భద్రత, సమానత్వం దిశగా ఒక అనివార్యమైన మార్పుకు నాంది కావాలి.

# ఎన్నికల సంస్కరణలపై ఆసక్తిలేని కాంగ్రెస్ ?

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో నానా తంటాలు పడుతోంది. పదేళ్లపాటు యూపిఎ ద్వారా ఓ వెలుగు వెలిగి నానా అరాచకాలకు పాల్పడింది. ఆనాడు పదేళ్లు ఎలా అధికారంలోకి వచ్చిందన్నది చెప్పడం లేదు. కేవలం ఓటు చోరీపైనే అధికారంలోకి వచ్చారా అన్నది ప్రజలకు చెప్పాలి. స్వాతంత్ర్యానం తరం అనేక ఏళ్లపాటు అధికారంలో ఉంది. అప్పుడు మరి ఓటు చోరీ చేశారా అన్నది చెప్పాలి. పార్లమెంటు లో ఓటు చోరీ సందర్భంగా కొన్ని మౌళిక ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి కాంగ్రెస్ పార్టీ, విపక్ష నేత రాహుల్ సమాధానం చెప్పలేక పోయారు. హోంమంత్రి అమిత్ షా అనేక విషయాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం ఎవరు ప్రధానిగా ఉండాలని ఓటింగ్ జరిగితే అంతా సర్దార్ పటేల్ పేరు చెప్పారు. కానీ నెహ్రూ మత్రమే ప్రధాని అయ్యారు. ఇందిర హయాంలె అలహాబాద్ హైకోర్టు, ఆమె ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అలాగే ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీని కాదని ఐదో స్థానంలో ఉన్న వ్యవక్తిని చీఫ్ జడ్జిగా నియమించారు.ఇలా అనేక అంశాలను అమిత్ షా ప్రస్తావించారు. ఇవన్నీ ఎందుకు చర్చించాలంటే ... కాంగ్రెస్ అధికారం కోల్పోతే ఓట్ చోరీ జరగిందని ఇటీవల రాహుల్ రంకెలు వేస్తున్నారు. ఢిల్లీలో ర్యాలీలు తీసి నానా హంగామా చేశారు. నిజానికి సర్‌పై చర్చలో ప్రధాన అంశాలేవీ చర్చకు రాలేదు. ఎన్నికల సంస్కరణలపై చర్చలో కాంగ్రెస్‌కు పెద్దగా ఆసక్తి లేదు. కేవలం ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ మండిపడుతోంది. అయితే పాక్, బంగ్లాదేశ్‌ల నుంచి అక్రమంగా వసలవచ్చిన వారి ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం తన విధిని తాను చేసుకుంటూ పోతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం ద్వారా రాహుల్ రాజ్యాంగ ద్రోహానికి పాల్పడ్డారనే భావించాలి. అలాగే భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దాఖలైన ఫిర్యాదులపై చట్టసభల స్పీకర్ ఉత్తర్వులు వెలువరించటానికి కాలవ్యవధిని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు గత తీర్పుల్లో ప్రకటించింది. కోర్టు ధిక్కార ఉత్తర్వుల దాకా వెళ్లిన దాఖలాలూ ఉన్నాయి. అయినా, రాజ్యాంగం ప్రసాదించిన విచక్షణ హక్కును సభాపతి సహేతుకమైన సమయంలో ఉపయోగించట్లేదనేది వాస్తవం. దీనిని ఎక్కడా రాహుల్ ప్రస్తావించలేదు. పార్లమెంట్ చర్చలో ఎక్కడా ఫిరాయింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో గెలిచిన ఒక సభ్యుడు ఎన్నికల తర్వాత అధికార పార్టీలో చేరడం అలవాటు చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఇది జరుగుతోంది. గెలిచిన



వారు మరో రాజకీయ పార్టీలో చేరటం ఆనవాయితీగా మారింది. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడిన సభ్యుడు ఆ ఓటర్ల తీర్పును కాలరాచి తన ఇష్టానుసారంగా అధికారంలో ఉన్న పార్టీలోకి మారిపోతున్నారు. పార్టీలు మారే ఈ విధానం మొట్టమొదటగా హర్యానాలో 'ఆయారామ్ గయారామ్'గా, ప్రచారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఎక్కువగా తెచ్చుకునే అవకాశం ఉంటుందని చెప్పడం ద్వారా రాజకీయ పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. అంటే విపక్షంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోక పోవడం అధికార పార్టీ తప్పిదంగా గుర్తించాలి. ఇలా పార్టీలు మారడం తెలుగు రాష్ట్రాల్లో చూశాం. తన నియోజక వర్గంలోని ఓటర్ల అభీష్టం మేరకే అధికార పార్టీ కండువా కప్పుకొన్నట్టు చెప్పుకోవటం సాకు మాత్రమే. అక్రమంగా వెనుకేసుకున్న ఆస్తులను సీబీఐ లేదా ఇతర దర్యాప్తు సంస్థల నుంచి కాపాడుకునేందుకు, దర్యాప్తులు జరగకుండా చూసుకునేందుకు చేస్తున్న విన్యాసాలు తప్ప మరోటి కాదు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. దీనిపై పార్లమెంటులో చర్చించడం రాహుల్‌కు ఇష్టం ఉండదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ప్రోత్సహించింది. ఇలా చర్చిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న భయం. అందుకే అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం రాహుల్‌కు నచ్చదు. ఓట్ చోరీ అంటూ ప్రచారం చేసి బీహార్‌లో బొక్కబోర్లా పడ్డారు. కాంగ్రెస్ ఓట్ చోరీకి ఇండియా కూటమితో సంబంధం లేదని కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా తాజాగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి. ఇండియా కూటమిలో దీనిపై స్పష్టత లేదా ఏకాభిప్రాయం లేదని అర్థం అవుతోంది. 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అనేది ఒకటి ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలనే నియమం చాలామంది చట్టసభల సభ్యుల్లో కనపడడం లేదు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలో చేరిన సభ్యుల సభ్యత్వం రద్దు ఫిర్యాదులు ఎంతకాలానికి పరిష్కారమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఐదేండ్ల సభ కాలపరిమితి కూడా ముగిసిపోతోంది. కోర్టుల్లో కూడా కేసులు తేలడం లేదు. తెలంగాణలో వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదం దాదాపు ఓ దశాబ్ద కాలం నడిచింది. ఆయన భారత పౌరుడా కాదా అన్నది కూడా తేల్చడంలో ఏళ్లు పడితే ఎలా. ఇవన్నీ కూడా ఎన్నికల సంస్కరణలో చర్చించాల్సిన అంశాలే. ఎన్నికల అంశాలన్నింటిని చర్చించి పారదర్శక విధానాలు అవలంబించాలి. అప్పుడే మన ఎన్నికల వ్యవస్థ పటిష్టగా ఉంటుంది. అది చేయకుండా కేవలం ఓట్ చోరీ అంటూ అక్రమ వలసదారులకు అండగా దేశంలో స్థానం కల్పించడం దేశద్రోహమే అవుతుంది. అందువల్ల సమగ్ర ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలి. తద్వారా రాహుల్ మంచి ఇమేజ్ సంపాదించుకోవచ్చు. అందుకు కాంగ్రెస్ పూనుంటే బాగుండేది. కానీ ఎన్నికల సంస్కరణలకు ఎవరు కూడా సిద్దంగా లేరని అర్థం అవుతోంది. అందుకే చర్చ అసమగ్రంగానే సాగింది.



## ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు

### 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిక

అమెరికన్ టైకూన్, ప్రపంచ కుబేరుడు, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డును నెలకొల్పారు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 600 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు . తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు. మస్క్ స్థాపించిన అంతరిక్ష సంస్థ స్పేస్‌ఎక్స్ విలువ 800 బిలియన్ డాలర్లకు చేరుకుని, ఐపీఓగా వచ్చే అవకాశం ఉందనే వార్తల నేపథ్యంలో ఆయన సంపద ఈ స్థాయికి పెరగడం విశేషం. వచ్చే ఏడాది స్పేస్‌ఎక్స్ పబ్లిక్‌లోకి వెళ్లడానికి సిద్ధమవుతోందని రాయిటర్స్ వార్తాసంస్థ గత వారం నివేదించిన విషయం తెలిసిందే. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42శాతం వాటా ఉంది. ఈ సంస్థ వాల్యూ పెరగడంతో మస్క్ సంపద కూడా వృద్ధి చెందింది. ఒక్క రోజులోనే 168 బిలియన్ డాలర్లు పెరిగి సోమవారం మధ్యాహ్నం సమయానికి మస్క్ నికర సంపద దాదాపు 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ వెల్లడించింది. ఇక ఈ ఏడాది అక్టోబరులో మస్క్ నికర సంపద 500 బిలియన్ డాలర్లు దాటిన సంగతి తెలిసిందే. 2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. ఆ తర్వాత మస్క్ సంపద పెరుగుతూ వస్తోంది. ఈ మూడేళ్లలోనే మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు దాటడం విశేషం. ఇప్పటివరకు ప్రపంచంలో ఏ కుబేరుడు ఈ స్థాయిలో సంపదను ఆర్జించలేదు. మరోవైపు కార్పొరేట్ చరిత్రలోనే అత్యధిక జీతం అందుకుంటున్న సీఈవోగా మస్క్ రికార్డు క్రియేట్ చేశారు. జీతం కింద మస్క్‌కు ట్రిలియన్ డాలర్లు ఇచ్చేందుకు టెస్లా కంపెనీ షేర్‌హోల్డర్లు ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. టెక్సాస్‌లోని ఆస్టిన్‌లో గత నెల జరిగిన టెస్లా వార్షిక సర్వసభ్య సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో పే ప్యాకేజీలో కొత్త రికార్డు క్రియేట్ అయ్యింది. మస్క్‌కు ట్రిలియన్ డాలర్ల పే ప్యాకేజీ అందాలంటే ఆయన ముందు కొన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం టెస్లా మార్కెట్ విలువ 1.4 ట్రిలియన్ల డాలర్లుగా ఉన్నది. అయితే ఆ మార్కెట్ విలువను ఆయన 8.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాల్సి ఉంటుంది. స్వీయ డ్రైవింగ్ చేస్తున్న లక్షల సంఖ్యలో రోబోట్యాక్సీ వాహనాలను ఆయన కమర్షియల్ ఆపరేషన్‌లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ఒకవేళ అన్నీ అనుకుట్లే సాగితే, ప్రపంచ కుబేరుడు మస్క్ ప్రపంచంలోనే తొట్టతొలి ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# వాజపేయి విగ్రహ ఆవిష్కరణకు
# కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరు





### బాజపా రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కేఎన్ఆర్

**గాజువాక జయ జయహే**

గాజువాక పాతకర్నవానిపాలెం బిజేపి కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్ఎస్ఎమ్ఈ డైరెక్టర్ బిజేపి శ్రీకాకుళం జిల్లా ఇంచార్జ్ విజయానందరెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గం ఇంచార్జి మరియు రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న అటల్ మోదీ సుపరిపాలన బస్సు యాత్ర డిశంబరు 20 న విశాఖ చేరుకుంటుందని తెలిపారు. బీచ్ రోడ్డు పార్క్ హోటల్ ఎదురుగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి విగ్రహాన్ని జిల్లా అధ్యక్షులు పరశురామరాజు ఆద్వర్యంలో ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బారీ బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. ముఖ్య అతిథిగా కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ పాల్గొంటారని తెలిపారు. కూటమి నాయకులు టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మేయర్ పీలా శ్రీనివాసరావు,హోంమంత్రి అనిత,మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు,నార్త్ శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు,కూటమి శాసనసభ్యులు, నాయకులు పాల్గొంటారని తెలిపారు. కేఎన్ఆర్ మాట్లాడుతూ గాజువాకలో ఇరవై వార్డుల నుండి కూటమి కార్యకర్తలు రెండు వేల మంది బస్సుల్లో, ఆటోల్లో,కార్లలో, బైకులు మీద వెళ్తున్నట్లు తెలిపారు. వాజపేయి విగ్రహానికి గాజువాక అసెంబ్లీ తరపున యాభై వేల ఐదు వందల రూపాయల నగదు జిల్లా ట్రెజరర్ కి అందజేస్తామని తెలిపారు. అనంతరం ఇటీవల ఎమ్ఎస్ఎమ్ఈ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన విజయానందరెడ్డిని, జిల్లా నూతన ఓబీసీ అధ్యక్షులు విజయ్ చంద్రని సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోంబాబు,ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు,సీనియర్ నాయకులు బాటా.శ్రీనివాసరావు,గూటూరు శంకరరావు,బొండా యల్లాజీరావు,ఒమ్మి రంగనాయకులు,చేబ్రోలు అశోక్,జిలకర్ర భువనేశ్వరి,అప్పలరాజు, తాతారావు,ప్లీడరు ఈశ్వరరావు,నాగేశ్వరరావు,సిరసపల్లి సత్యనారాయణ, బొత్స జగదీష్, మనోహర్, కృష్ణారెడ్డి,రవీంద్ర,సాలాపు నూకరాజు,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## మరింత మెరుగైన సేవలు అందించేందుకే
# సెల్ ఫోన్లు పంపిణీ

### ఎమ్మెల్యే బండారు

**మాడుగుల డిసెంబరు 16**

అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్లు విధి నిర్వహణలో మరింత మెరుగైన సౌకర్యవంతమైన సేవలు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సెల్ఫోన్ పంపిణీ చేపట్టిందని స్థానిక ఎమ్మెల్యే బందర్ సత్యనారాయణమూర్తి చెప్పారు. మంగళవారం మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అంగన్వాడీ టీచర్లకు సూపర్వైజర్లకు సెల్ఫోన్లో పంపిణీ చేశారు. సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు చెప్పారు. మాడుగుల సిడిపిఓ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూగర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతోరాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు, సూపర్వైజర్లకు 5జి మొబైల్ ఫోన్ల పంపిణీ చేయడం జరుగుతుందని వాటిని సద్వినియోపరుచు కోవాలన్నారు. ఈ సందర్భంగా మాడుగుల మండలంలో గల 160 మంది అంగన్వాడి కార్యకర్తలు సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ టి వి రాజారాం, మార్కెట్ కమిటీ చైర్మన్ పి అప్పలరాజు, ఎండిఓకే అప్పారావు, సహకార సంఘ అధ్యక్షుడు కే త్రినాధ రావు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.




## సౌకర్యమంతమైన విధులు నిర్వహణకు
# సెల్ఫోన్లు పంపిణీ

### ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు

**చోడవరం డిసెంబరు 16 (జయ జయహే)**

అంగన్వాడి టీచర్లు సూపర్వైజర్లు విధి నిర్వహణలో సౌకర్యవంతమైన నిర్వహణకే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సెల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు స్థానిక ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు చెప్పారు. మంగళవారం రావికమతం ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మెరుగైన సేవలను అందించడం, పిల్లల పోషణ, బరువు, ఎత్తు కొలతలు వంటి వాటిని నమోదు చేయడంతో పాటు ప్రతి రోజూ బాల సంజీవని, పోషణ్ ట్రాకర్, మాతృవందన యోజన.. తదితర యాప్ ల ఆధారంగా సౌకర్యవంతంగా విధులు నిర్వర్తించాలానే ఆలోచనతోరాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కార్యకర్తలకు, సూపర్వైజర్లకు 5జి మొబైల్ ఫోన్ల పంపిణీ చేయడం జరుగుతుందని వాటిని సద్వినియోపరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రావికమతం మండలశీ లోని 294మంది అంగన్వాడి కార్యకర్తలు, 7మంది సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేశారు.రావికమతం మండలాలలో మొత్తం మంది అంగన్వాడీ మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్స్ గా ఉన్నతీకరణకు అనుమతులు రాగా వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండ నాయుడు ,విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ ,మండల పార్టీ అధ్యక్షులు శంకరరావు,చోడవరం నియోజవర్గం మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి గోవిందరావు ,బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు గుట్టల చిన్న,సర్పంచులు గంజి మోదీ నాయుడు,శివ,ఎంపీటీసీలు గంజి సూర్యనారాయణ,నాగేశ్వరరావు

# ఘనంగా ప్రామిస్ ఫుల్ ఫీల్డ్ క్రిస్మస్ వేడుకలు

### ముఖ్యఅతిధిగా
### డా: బొల్లవరపు జాన్ వెస్లీ

**విశాఖపట్నం (జయ జయహే)**

సిరిపురం, ఉడా చిల్డ్రన్ థియేటర్ లో యునైటెడ్ ఇన్ క్రైస్ట్ ఆధ్వర్యంలో ప్రామిస్ ఫుల్ ఫీల్డ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ మరియు ముఖ్య ప్రసంగీకులుగా అంతర్జాతీయ సువార్తకులు రెవరెండ్ జోసెఫ్ ప్రకాష్ పాల్ హాజరయ్యారు ఈ కార్యక్రమానికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవ గీతాల పాటల పోటీలు నిర్వహించడం జరిగింది. బి జెడ్ ఎల్ చర్చ్ విశాఖపట్నం మొదటి బహుమతి సాధించడం జరిగింది. విజేతలకు బొల్లవరపుజాన్ వెస్లీ మరియు జోసెఫ్ ప్రకాష్ పాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది, అనంతరం విచ్చేసిన అతిధులను శాలువలతో ఘనంగా సత్కరించడం జరిగింది. .చివరిగా క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి క్యాండిల్ సర్వీస్ చేయడం జరిగింది. ఈ సభకు సభాధ్యక్షత వహించిన సభాధ్యక్షుడు యునైటెడ్ ఇన్ క్రైస్ట్



నిర్వాహకుడు మండపాక సునీల్ ఐజక్ మాట్లాడుతూ విశాఖపట్నంలోని అన్ని చర్చి లలోని యువకులందరూ కలిసి ఈ యునైటెడ్ ఇన్ క్రైస్ట్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. విశాఖపట్నం అంటేనే విశ్వాసుల పట్టణమని అలాంటి ఈ పట్టణంలో దేవుని సేవచేయడము దేవుడు మా యునైటెడ్ ఇన్ క్రైస్ట్ యువ నాయకులకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. క్రైస్తవుడంటేనే కృతజ్ఞతకు చేసినమని ఆ విధంగా ప్రతి క్రైస్తవుడు ఇతరుల పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ క్రైస్తవులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు,మతం అనేది దేవుని మన అన్వేషించడంలో ఒక భాగం అని అందుకే ఎవరికి నచ్చిన మతాన్ని వారు అనుసరిస్తారని, ఈ అన్వేషణలో ఏసుక్రీస్తు మనలను వెతుక్కుంటూ ఈ భూలోకంలోకి రావడం జరిగిందని మన అందరి పాపాల కోసం ఆయన శిలువ మీద మరణించడం జరిగిందని అందుకే క్రైస్తవ మతానికి ప్రపంచంలో అంత ప్రాచుర్యం ఉందని తెలిఫారు. ముఖ్య ప్రసంగీకులుగా విచ్చేసిన రెవరెండ్ జోసెఫ్ ప్రకాష్ పాల్ మాట్లాడుతూ ప్రపంచంలో అందరూ జరుపుకునే ఏకైక పెద్ద పండుగ క్రిస్మస్ అని, కొన్ని దేశాల్లో ఈ పండుగను నెలరోజులు పైగా జరుపుకుంటారని తెలిపారు. క్రైస్తవులు అందరూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని యేసు క్రీస్తు చెప్పిన మాటలను ఆచరించాలని, అదే నిజమైన సువార్త సేవ అని నీ పూర్ణ హృదయంతోను నీ పూర్ణ మనసుతో నీవు దేవుని ఆరాధిస్తేనే దేవుడు మెచ్చుకుంటాడని ఆ విధంగా ప్రతి క్రైస్తవుడు ఆచరించాలని చెప్పారు. తన్ను తాను తగ్గించుకొనువాడు హెచ్చించబడును అను ఏసుక్రీస్తు చెప్పిన మాటలను క్రైస్తవులందరూ ఆచరించి ఇతర మతాల వారికి ఆదర్శంగా నిలవాలని కోరారు క్రైస్తవ్యం అంటే ఒక మతం కాదని ఒక మార్గమని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండపాక ప్రసాద్, ఎడ్వర్డ్ కరుణాకర్, మాథ్యూ పీటర్,సన్నీ జోసఫ్, శ్యాం శ్రీనివాస్ ,జాన్వుడ్ ,డిఎన్ఎఎన్ కుమార్, ఆర్ఎస్ జాన్, సురేష్, విన్సెంట్ ,ఆశీర్వాద్ లుక్ ,సుమన్,సదానం,ద మోజెస్, జీవ రతన్ అనిల్ పాల్, కి షోర్ , గుడివాడ సునీల్, శిరోమణి రావు, దయానా,అధిక సంఖ్యలో క్రైస్తవ మత పెద్దలు నాయకులు క్రైస్తవ కుటుంబాలు పాల్గొన్నారు.



## కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# అన్నదానం

### వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి
### వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త
### శ్రీ వరికూటి అశోక్ బాబు పుట్టినరోజు సందర్బంగా కార్యక్రమం నిర్వహణ

**తెనాలి జయజయహే న్యూస్:**

గుంటూరు జిల్లా: తెనాలి టౌన్ కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీ వరికూటి అశోక్ బాబు పుట్టినరోజు సందర్భంగా వారి అభిమానులు దాసరి కిరణ్ బాబు, సయ్యద్ సిరాజుద్దీన్, బోల్లెద్దు ప్రతాప్, వేల్పూరి నాగేశ్వరావు, కొక్కిలిగడ్డ గోపి ల సహకారంతో తెనాలి కఠెవరంలోని కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ చిల్డ్రన్స్ హోమ్ లో అనాధ పిల్లలకు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక్ ఫౌండేషన్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ నందూరి కార్తీక్ మాట్లాడుతు వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ వరికూటి అశోక్ బాబు పుట్టినరోజు సందర్భంగా దాసరి కిరణ్ బాబు, సయ్యద్ సిరాజుద్దీన్, బోల్లెద్దు ప్రతాప్, వేల్పూరి నాగేశ్వరావు, కొక్కిలిగడ్డ గోపి ల సహకారంతో హోమ్ లో ఉన్న పిల్లలకు అన్నదానం చేయడం జరిగిందని, శ్రీ వరికూటి అశోక్ బాబు ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, అ దేవుని చల్లని దీవెనలు, ఆశీస్సులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని రాబోయే రోజుల్లో వేమూరు నియోజకవర్గనికి శాసన సభ్యులుగా ఎన్నిక అవ్వాలని కోరారు, ఈ కార్యక్రమానికి సహకారం అందించిన దాసరి కిరణ్ బాబు, సయ్యద్ సిరాజుద్దీన్, బోల్లెద్దు ప్రతాప్, వేల్పూరి నాగేశ్వరావు, కొక్కిలిగడ్డ గోపి లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన జ్యోతుల నవీన్

**గోకవరం జయ జయహే ప్రతినిధి**

గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో రెండు తాటి ఆకు ఇల్లులుదగ్ధమయ్యాయి. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు పది లక్షల రూపాయలు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితులు స్థానిక టిడిపి నేతలకు తెలిపారు. సమస్యను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పందించారు. తక్షణ సహాయం కింద బాధితులకు 25 కేజీల బియ్యం, 5000 రూపాయల నగదు స్వయంగా ఆయనే వచ్చి అందజేశారు. అగ్నిప్రమాదం జరిగి నిరాశ్రయులైన బాధితులకు ప్రభుత్వం ద్వారా రుణం అందించి, నూతన గృహాలు నిర్మించేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవీన్ వెంట టిడిపి మండల అధ్యక్షులు పిల్లా చంటిబాబు, ఉంగరాల రాము, ఎస్వీఎస్ అప్పలరాజు, దాసరి తమన్న దొర, దాసరి సీతారామకృష్ణ, మల్లవరం గ్రామ సర్పంచ్ ఇడుదల లక్ష్మీ అర్జునరావు, ఎంపీటీసీ సభ్యులు మరిచే అరుణ అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత

**విశాఖపట్నం (జయ జయహే)**




విశాఖ దక్షిణ నియోజకవర్గం జీవీఎంసీ 32 వ వార్డుకు చెందిన కె.వెంకట మోహన్ రెడ్డి అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దక్షిణ నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32 వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అందజేశారు.వెంకట మోహన్ రెడ్డికి ఊపిరితిత్తులలో నీరు పట్టేయడంతో అతనికి వైద్యం చేయడం జరిగింది.ఈ నిమిత్తం లక్ష ఇరవై వేల రూపాయల చెక్కును అతనికి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.సంక్షేమ సక్రమంగా అమలు చేస్తూ ప్రజలు సంతోషంగా ఉండే విధంగా అహర్నిశలు కృషి చేస్తుందన్నారు.కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు.డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మోహన్ రెడ్డి వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి లక్ష ఇరవై ఆరువేల రూపాయల చెక్కును అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమర్థ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పథంలో ముందుకు వెళ్తుందన్నారు.ఈ ప్రభుత్వము ఎప్పుడు ప్రజల క్షేమం కోసమే పనిచేస్తుందని వెల్లడించారు.తమ వార్డు అభివృద్ధి విషయంలో అన్ని విధాలుగా సహకరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుడివాడ అమర్నాథ్ వ్యాఖ్యలు రాజకీయ దుష్ప్రచారమే

**వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్**

**విశాఖపట్నం,జయ జయహీ న్యూస్:**

వైసీపీ నేత,మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా రాజకీయ దుష్ప్రచారంతో కూడినవని,ప్రజలను తప్పుదారి పట్టించే ఉద్దేశంతోనే చేస్తున్నారని విశాఖపట్నం మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ విమర్శించారు.ఐటీ పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి జరిగితేనే రాష్ట్రానికి ఉద్యోగాలు, ఆదాయం లభిస్తాయన్న మౌలిక సత్యాన్ని అమర్నాథ్ గ్రహించాలని సూచించారు.కావాలనే గుడివాడ విమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.సత్వ సంస్థకు భూమి కేటాయింపు పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా జరిగిందని, ఇందులో ఎలాంటి అక్రమాలకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు.అభివృద్ధి కార్యక్రమాలకు రియల్ ఎస్టేట్ అనే ముద్ర వేయడం ద్వారా



పెట్టుబడిదారులను భయపెట్టే ప్రయత్నం జరుగుతోందని ఆక్షేపించారు.జగన్ ప్రభుత్వం రూ. 2.66 లక్షల కోట్ల అప్పులు చేసినప్పటికీ ఒక్క పరిశ్రమను కూడా రాష్ట్రానికి తీసుకురాలేదని గుర్తు చేశారు.ప్రస్తుతం అభివృద్ధి ప్రారంభమవుతుండటాన్ని తట్టుకోలేకనే వైసీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.జగన్ పాలనలో ప్రజా ఆస్తులు ఎవరి చేతుల్లోకి వెళ్లాయో రాష్ట్ర ప్రజలకు బాగా తెలుసని, వైసీపీ పాలనలో అవినీతి, అప్పులు, విధ్వంసం తప్ప మరే అభివృద్ధి జరగలేదని విమర్శించారు. విశాఖను ఐటీ హబ్‌గా మార్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధిని అడ్డుకునే వారి ప్రయత్నాలను ప్రజలే తిప్పికొడతారని ధీమా వ్యక్తం చేశారు.అదేవిధంగా, మెరుగైన విద్య కోసం పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ విధానమే ఉత్తమమని పార్లమెంటరీ స్థాయి సంఘం స్పష్టం చేసిందని తెలిపారు.జగన్‌మోహన్ రెడ్డి ప్యాలెస్ నిర్మించినప్పటికీ, ఒక్క మెడికల్ కాలేజ్ కూడా నిర్మించలేకపోయారన్న విషయం ప్రజలు గమనిస్తున్నారని ఎం.వి. ప్రణవ్ గోపాల్ వ్యాఖ్యానించారు.

# వే మేకర్స్ ఫౌండేషన్ బృందంతో కిట్లులు నోస్టులు చీరలు పంపిణీ కార్యక్రమం



**అరకులోయ: జయ జయహే.**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకువేలి మండలం గన్నెల పంచాయతీ గన్నెల గ్రామంలో మంగళవారం నాడు ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న గిరిజన పిల్లలకు వే మేకర్స్.ఫౌండేషన్ చైర్మన్ యేసుదాసు హైదరాబాద్ వారి బృందం సహకారంతో తడబారికి అప్పలస్వామి. శామ్యూల్. ఆధ్వర్యంలో. గన్నెల గ్రామంలో వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేశారు .ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో నూట 119 మంది గిరిజన పిల్లలకు . నోట్ పుస్తకాలు స్టేషనరీ కిట్టులు అందజేయడం జరిగింది. డుంబ్రిగూడ మండలాల్లో కూడా మహిళలకు చీరలు పిల్లలకునోటుపుస్తకాలు స్టేషనరీ కిట్టులు పంపిణీ చేసామని తెలియజేశారు. అక్కడ గిరిజనులు వే మేకర్స్ ఫౌండేషన్ బృందానికి ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తపరచారు.

# ఆక్వా కల్చర్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**రైతుల ఆదాయం పెంపే లక్ష్యం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, డిసెంబర్:16 (జయ జయహే)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఆక్వా రంగం కీలకమైన ఆధారంగా మారిందని, ఆక్వా కల్చర్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, మత్స్య శాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం కృష్ణా జిల్లా పెనమలూరులోని మత్స్య శాఖ కార్యాలయంలో రాష్ట్ర ఆక్వాకల్చర్ అభివృద్ధి అధికార సంస్థ పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితులు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్



విధించిన టారిఫ్ ల వల్ల ఏర్పడుతున్న ఇబ్బందులు ఆక్వా రైతులపై ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, వాటిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటోందన్నారు. దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ రొయ్యలకు ఉన్న నాణ్యత, విశ్వసనీయతపై విస్తృత ప్రచారం అవసరమని, కొత్త మార్కెట్ల అన్వేషణ, ఎగుమతుల పెంపు, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. నాణ్యతపై ప్రతి రైతు దృష్టి పెట్టాలని, అప్పుడే మంచి ధర లభిస్తుందన్నారు. దేశ మత్స్యరంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 29 శాతం ఉందని తెలిపారు. చేపలు, రొయ్యల చెరువులకు సర్వే నెంబర్ ఆధారంగా రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని సీఎం సూచించారని, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 48 శాతం చెరువుల రిజిస్ట్రేషన్ పూర్తయిందన్నారు. గతంలో రైతులు చెరువుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎదుర్కొన్న ఇబ్బందులను తొలగించామని, చెరువులకు జియో ట్యాగింగ్ కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. ఆక్వారంగ సమస్యల పరిష్కారానికి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఇప్పటివరకు ఆక్వా రైతులకు రూ.800 కోట్ల విద్యుత్ రాయితీ అందించామని, దీన్ని రూ.1,200 కోట్లకు పెంచుతున్నామని, రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకే విద్యుత్ రాయితీ వర్తిస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# తొట్టంబేడు తహశీల్ రూటే సెపరేటు!

## అధికార పార్టీ నాయకులకే దిక్కూ మొక్కూ లేదు

**తొట్టంబేడు,జయజయహే.**

తహశీల్దార్,డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్ మరియు ఆర్.ఐలు.....ఎవరికి వారు తలో దారిలో పయనిస్తున్నారు!తొట్టంబేడు మండల తహశీల్దార్ కార్యాలయంలో లంచాల కోసం పనులు పెండింగ్‌లో పెట్టి అర్జీ దారులను ముప్పుతిప్పలు పెడుతున్నట్లు కార్యాలయం వద్ద వేచియున్న ప్రజలను విచారిస్తే తెలిసింది.ఇటు రైతులు కానీ, అటు రాజకీయ పార్టీ నాయకులు గాని కాళ్లు అరిగేలా తిరుగుతున్నా... నిమ్మకు నీరెత్తినట్లు అధికారులు వ్యవహరిస్తున్నారు.ఏదైనా సమాచారం కోసం తొట్టంబేడు తహశీల్ కార్యాలయానికి వెళ్ళాలనుకునే పాత్రికేయులు రాశి ఫలాలు చూసుకొని వెళుతున్నారు. ఎలా పడితే అలా వెళితే మాత్రం రాజపూజ్యం 0, అవమానం 14 అవుతుందని, తహశీల్దారు వారు గతంలో వ్యవహరించిన తీరును గుర్తు చేసుకొని హడలిపోతున్నారు.అటు పి.యం. అయినా, ఇటు సి.యం. అయినా తమను కలవడానికి తమ దగ్గరకు వచ్చిన వారిని కూర్చోబెట్టి, తరువాతనే వారితో ముచ్చటిస్తారు.....తొట్టంబేడు తహశీల్దారు వారి కార్యాలయంలో మాత్రం స్థాయిని బట్టి కూర్చోబెట్టి మాట్లాడటం అనే గొప్ప అవలక్షణాన్ని గతంలో చూశాము, ఇప్పుడు కూడా అదే తీరు అక్కడ దర్శనమివ్వడం సందర్శకులకు తీవ్రమైన ఆవేదనను కలిగిస్తోంది.నిరుపేద రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వారికి అనుకూలంగా ఉండి కానుకలు సమర్పించిన వారి ఫైళ్ళు ముందుకు సాగుతున్నాయి.ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వాళ్ళు



పొజిషన్ సర్టిఫికెట్లు డైరెక్ట్ గా కార్యాలయానికే వచ్చి తీసుకెళ్తున్నారు. నిరుపేదలు మాత్రం పొజిషన్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వస్తోంది.తహశీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, మండల సర్వేయర్ మరియు ఆర్.ఐ ల మధ్య సత్సంబంధాలు లేకపోవడంతో, ఒకరి మీద ఒకరు కుంటి సాకులు చెప్పుకుంటూ సమన్వయ లోపంతో పరిపాలన అస్తవ్యస్తంగా ఉంది.తొట్టంబేడు మండలం అంటేనే అవినీతి, లంచగొండితనం మరియు నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్ గా మారిందని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సంస్కృతిని రూపుమాపి నిజాయితీగా, నిష్పక్షపాతంగా ప్రజలకు పరిపాలన అందించే అధికారులను తొట్టంబేడు రెవెన్యూ కార్యాలయంలో నియమించేలా చూడాలని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిని మండల ప్రజలు వేడుకుంటున్నారు.



# మాడుగుల సబ్ రిజిస్ట్రార్‌గా సంజీవయ్య

**మాడుగుల డిసెంబరు 16**

మాడుగుల సబ్ రిజిస్టర్ గా బి సంజీవయ్య నియామకం అయ్యారు. ఈయన విజయవాడ కమిషనర్ కార్యాలయం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసిన రిజిస్టర్ పదవి విరమణ చేయడంతో పోస్టు ఖాళీ ఏర్పడింది. ఇప్పటివరకు కార్యాలయం సీనియర్ సహాయకులు ఇన్చార్జిగా వ్యవహరించగా తాజాగా సంజీవయ్య నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో పనులు పూర్తి చేసి పంపిస్తామని చెప్పారు.



# పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశలో పయనిస్తుంది

**రెడ్డివారి గురువారెడ్డి**

**శ్రీకాళహస్తి,జయజయహే.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులతో అభివృద్ధి దిశలో పయనిస్తుందని చిత్తూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి అన్నారు,తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడులతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశలో ముందుకు పోతుందని తెలియజేశారు. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిశ్రమలు ఆంధ్రప్రదేశ్ కు రానివ్వకుండా రాష్ట్రాన్ని అధపతాళానికి తొక్కి రాష్ట్రాన్ని ఆటవిక పాలనతో రాజారెడ్డి రాజ్యాంగాన్ని రాష్ట్రంలో అమలుపరిచి ప్రజా సంకటకంగా పరిపాలన కొనసాగించారని, 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలో వచ్చిన వెంటనే రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచే దిశగా అనేక కార్యాచరణ చేపట్టారని, పెట్టుబడులు దారులను ఆకర్షించే విధంగా దేశ విదేశాలు తిరిగి పారిశ్రామికవేత్తలతో సమావేశాలు నిర్వహించి, ఆంధ్రప్రదేశ్ కు పరిశ్రమలు వచ్చే విధంగా కార్యాచరణ దాల్చారని, వచ్చిన పరిశ్రమవేత్తలకు పరిశ్రమలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడంతో , దేశ విదేశాల్లోని పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్లో పరిశ్రమలు పెట్టడానికి మక్కువ చూపుతున్నారని ,తద్వారా దేశంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కార్యాచరణ చేపట్టారని, పెట్టుబడుల దారులతో రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చూసి ఓర్వలేక ప్రచారం మాధ్యమాలలో కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడం సమంజసం కాదని తెలియజేశారు.



# ప్రారంభమైన ధనుర్మాసం ఉత్సవాలు

**చోడవరం : డిసెంబర్ 16, జయ జయహే**

ధనుర్మాసం, మకర సంక్రమణ పూజాదికాలు మంగళవారం మధ్యాహ్నం నుంచి శ్రీమన్నారాయణునికి పూజా కార్యక్రమాలతో ప్రారంభించినట్లు పట్టణ వేద పండితులు తెలిపారు.వేకువ జాము నుండి శ్రీ లక్ష్మీ నారాయణులు, శ్రీదేవి భూదేవి సమేత కేశవుడు శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరాములవారికి వారికి హరినామస్మరణతో నగర సంకీర్తనలు, మేలుకొలుపులు ప్రారంభిస్తారని తెలియజేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరునికి, శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కేశవస్వామికి తిరుప్పావై పాశురాలను పఠిశీచడం, ప్రత్యేక కైంకర్యాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వార దర్శనం కల్పించబడునని, జనవరి 14వ తేదీన ధనుర్మాస ఘడియలు ముగుస్తాయని, ఈ నెల రోజులుపాటు భక్తులు, భాగవతులు అందరూ వచ్చి స్వామివారిని దర్శించుకొని, తీర్థ, ప్రసాదాలు తీసుకొని తరిస్తారని శ్రీదేవి భూదేవి సమేత శ్రీశ్రీశ్రీ కేశవస్వామి ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శనం సీతారామాచార్యులు తెలిపారు.

# వాళ్ళు విజన్ లెస్ పీపుల్

మొదటి పేజీ తరువాయి...

ఉన్నారు. మా యంగ్ అండ్ డైనమిక్ లీడర్ కె.రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అదితి గజపతిరాజు. మేం మిస్సైల్స్ గా పనిచేస్తున్నాం. జీపీఎస్ కూడా చాలా అవసరం అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

**ఏపీలో మీరు చూస్తున్నది ఓ చరిత్ర**

ఈ రోజు ఏపీలో మీరు చూస్తున్నది ఓ చరిత్ర. మేం చరిత్ర సృష్టిస్తున్నాం. ఏపీకి ఏదో చేయాలి అని ఇక్కడున్న పెద్దలందరూ అహర్నిశలు కృషిచేస్తున్నారు. విభజనతో మనం చాలా నష్టపోయాం. దక్షిణ భారతదేశంలో ఏపీ తలసరి ఆదాయం చాలా తక్కువగా ఉంది. దీనిని అధిమించాలని అహర్నిశలు కష్టపడుతున్న వ్యక్తులు వీరు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గెలుపు కోసం నేను ఎక్కువ కష్టపడుతున్నాను. ఎందుకంటే ఐటీ కంపెనీలు ఎక్కువగా భీమిలికే వస్తున్నాయి. జీఎంఆర్ ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ. ఇక్కడే మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు. ఆయన పదో తరగతి ఫెయిల్ అయ్యారు. తర్వాత పట్టుదలతో చదివి దేశానికే కాదు.. ప్రపంచానికే అతిపెద్ద పారిశ్రామికవేత్తగా ఎదిగారు. జీఎంఆర్ గారు శంషాబాద్ విమానాశ్రయం నిర్మించాలని భావించినప్పుడు చంద్రబాబు గారికి సందేహం ఉండేది. తర్వాత తన సామర్థ్యం నిరూపించుకున్నారు.



చంద్రబాబుని ఒప్పించి ప్రపంచంలో నెం.1 ఎయిర్ పోర్ట్ నిర్మిస్తామని చెప్పారు. అనుకున్నది సాధించారు. ఈ రోజు తెలంగాణ జీడీపీలో 12 శాతం జీఎంఆర్ ఎయిర్ పోర్ట్ అందిస్తోంది. ఎయిర్ పోర్ట్ కు 5వేల ఎకరాలు అవసరమా అని ఆనాడు ఎగతాళి చేశారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఈ రోజు వెళ్లి చూడండి. బెంగళూరు, చెన్నైలలో రెండో ఎయిర్ పోర్ట్ నిర్మించే పరిస్థితి. చంద్రబాబు విజన్ వల్ల హైదరాబాద్ కు ఆ అవసరం లేదు. వచ్చే వందేళ్లను దృష్టిలో పెట్టుకుని నిర్మించారు అని లోకేశ్ పేర్కొన్నారు.

**25 శాతం తెలుగువారు ఉండాలనేది లక్ష్యం**

విజన్ అనేది చాలా అవసరం. కొంతమంది విజన్ లెస్ పీపుల్ విజనరీని ఎగతాళి చేస్తారు. చంద్రబాబు ను, రాజుని కలిసిన తర్వాత ప్రపంచ సివిల్ ఏవియేషన్ వర్క్ ఫోర్స్ లో 25 శాతం తెలుగువారు ఉండాలనేది లక్ష్యమని చెప్పారు. ముఖ్యమంత్రిగా నా సహకారం ఉంటుందని చెప్పారు. దేశంలో కనీసం 70శాతం వర్క్ ఫోర్స్ తెలుగువారు ఉండాలన్నారు. చంద్రబాబు గారు తన విజన్ తో ఆదేశాలు జారీ చేశారు. ఒక వరల్డ్ క్లాస్ ఇన్ స్టిట్యూట్ తయారు చేయాలని. ఏదో ఒక యూనివర్సిటీ ఏర్పాటుచేయడం కాదు.. కామన్ ఇన్ ఫ్రాస్టక్చర్, ఎకో సిస్టమ్ క్రియేట్ చేయాలని మేమంతా భావించాం. బెస్ట్ ఇన్ క్లాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీని తీసుకువస్తేనే మన ప్రాంత రూపురేఖలు మారతాయని ఆనాడు మేం తీసుకున్న ఒక నిర్ణయం ఇది. అని లోకేశ్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్, మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ పి.అశోక్ గజపతిరాజు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఏపీ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, జీఎంఆర్ సంస్థల ఎయిర్ పోర్ట్స్ ఛైర్మన్ జీబీఎస్ రాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.















# భవిత కేంద్రానికి కుర్చీలు బహూకరణ

**గోకవరం జయ జయహే ప్రతినిధి**

గోకవరం గ్రామానికి చెందిన జి.వి.కృష్ణారావు మాస్టారు జన్మదినం సందర్భంగా గోకవరం భవిత కేంద్రం నందు ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు కుర్చీలుబహుకరించారు. గతంలో కృష్ణారావు మాస్టారు గోకవరం మండలంలో పలు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగాసేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలు దివ్యాంగ పిల్లల నడుమ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం భవితా కేంద్రం నందు ఉపాధ్యాయురాలు ఎస్తేరు రాణి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల అవసరాలను గుర్తించి, విద్యార్థులకు కుర్చీలను బహుకరించిన కృష్ణారావు మాస్టారుకు, వారి కుమారులు వారి కుమారులు శ్రీనివాసరావు, వేణు మాధవ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం భవిత కేంద్రం నందు విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు



# డౌనూరు ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏపీడబ్ల్యూఓ క్రాంతి కుమార్



**కొయ్యురు : (జయ జయహే )న్యూస్ డిసెంబర్ 17**


అల్లూరు జిల్లా కొయ్యూరు మండలం ఏ టి డబ్ల్యూ ఓ క్రాంతి కుమార్ సోమవారం డౌనూరు ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పదో తరగతి వంద రోజులు యాక్షన్ ప్లాన్ పై కొన్ని అవకతవకాలు ఉన్నాయని వాటిపై సమీక్షించారు. విద్యార్థులు మిడ్డెన్ టెస్ట్ పై ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా విద్యారంగంలో విద్యార్థుల అభ్యసన పురోగతిని మధ్యతనంగా చేయటానికి ఉపయోగించే మిడ్డేన్ టెస్ట్ ఇది. ప్రాథమిక పరీక్ష ముందు నిర్వహించబడుతుందని దీని ద్వారా విద్యార్థులు ఎంతో కొంత నేర్చుకోవడానికి భరోసా బోధన పద్ధతులు సర్దుబాటు చేయటానికి సహాయపడుతుందని తెలిపారు. విద్యార్థులు నిర్దిష్ట కాలా వ్యవది లో ఎంత నేర్చుకున్నారో ఏ అంశాలపై వెనకబడి ఉన్నారో అని తెలుస్తుంది విద్యార్థులు మెరుగైన విద్యకు అందించటం. 10వ తరగతి పరీక్షల్లో సత శాతం సాధించడానికి మిడ్డెన్ టెస్టు ఉపయోగపడుతుందని తెలిపారు.



# శ్రీకాళహస్తీశ్వరుని సేవలో రష్యన్ భక్తులు

**శ్రీకాళహస్తి,జయజయహే.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయానికి రష్యా దేశానికి చెందిన 29 మంది భక్తులు మంగళవారం విచ్చేశారు. దేశ పర్యటనలో భాగంగా వివిధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలు వారు సందర్శిస్తున్నారు. మంగళవారం శ్రీకాళహస్తి ఆలయానికి విచ్చేశారు. ఆలయంలో 500 రూపాయల రాహు కేతు పూజ చేయించుకున్నారు. ఆ తర్వాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని వారు తెలిపారు.





# సిడిగరువులో మంచినీటి కొరత

**అనంతగిరి: జయ జయహే.**

అనంతగిరి మండలం కీవర్ల పంచాయతీ సిడిగరువు గ్రామం లో మంచినీటి కొరత. ఇక్కడ గిరిజనులు తాగునీటి సమస్య ఎక్కువగా ఉండడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సుమారు అరకిలోమీటర్ దూరంలో నుండి గెడ్డ నీళ్లు బిందెలతో మూసుకుని తీసుకొచ్చి త్రాగడంతో జబ్బులు జ్వరాలు వస్తున్నయి అన్నారు. అంత దూరం నుండి తెచ్చుకోవడానికి ఆడవాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు పంచాయతీ ప్రతినిధులు కానీ ఎవరు కూడా పట్టించుకోలేని ఆరోపించారు. మా సమస్యలు చాలా ఇబ్బందిగా ఉంది కావున పంచాయతీ నిధులతో లేదంటే అధికారులు ఇచ్చే నిధులతో మా గ్రామానికి మంచినీటి సమస్యలు తీర్చగలరని కోరుతున్నారు. 2014లో ఇచ్చినటువంటి వాటర్ స్కీము పోయినది కావున కొత్తగా మాకు వాటర్ ట్యాంక్ ను పైపులైను నిర్మించగలరని. అధికారులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో కివర్ల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ దురియ నూకరాజు. గ్రామ ప్రజలు మహిళలు అందరూ కలిసి ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనది .గ్రామ కమిటీ నాయకులు గిన్నెల సత్తిబాబు తెలుగుదేశం బూత్ కమిటీ కొర్ర సోమన్న.కిల్లో శరబన్న. కిల్లో సత్తిబాబు. ఇల్లు రాజారావు. ఇందులో పాల్గొనడం జరిగింది.



# విధేయతకు దక్కిన పట్టం

**టీడీపీ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య**

**గుంటూరు (జయ జయహే)**

గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా, సీనియర్ నాయకుడు మరియు లెదర్ కార్పొరేషన్ ఛైర్మన్ గా పిల్లి మాణిక్యాలరావు ను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేసారు..రాజకీయాలలో అపార అనుభవం ఉన్న పిల్లి మాణిక్యాలరావు పార్టీ పట్ల, అధినేత నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం పట్ల చూపిన అంకితభావం మరియు విధేయత ఎంతో గొప్పది. ఒక సీనియర్ నాయకులు గా, రాష్ట్ర అధికార ప్రతినిధిగా అనుభవం గుంటూరు జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి, కార్యకర్తలను ఒకే తాటిపై నడిపించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అతని నాయకత్వంలో జిల్లాలో తెలుగుదేశం పార్టీ విజయపథంలో దూసుకువెళ్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నామని తెలిపారు.

For a pure tomorrow.. జయహో



కివీ పండుతో

# ఆరు ఆరోగ్య ప్రయోజనాలు

పండ్లు, కూరగాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో మన శరీరానికి కావాల్సిన విటమిన్‌లు, ఖనిజాలు, ఫైబర్‌లు పుష్కలంగా ఉంటాయి. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండ్లలో కివీ పండు కూడా ఒకటి. ఈ పండును తరచూ మన డైట్‌లో భాగం చేసుకోవడం ద్వారా చర్మ సంరక్షణ నుంచి వ్యాధినిరోధకత వరకు ఆరు రకాల ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. మరి ఆ ప్రయోనాలేమిటో చూద్దాం..
తరచూ కివీ పండును తింటే..
ఈ ఆరు ఆరోగ్య ప్రయోజనాలు మీ వెంటే..!

**1. నాజూకైన చర్మం**

కివీ పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఈ విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా, నాజూకుగా ఉంచుతుంది. వంద గ్రాముల కివీ పండు తింటే ఒక రోజులో దేహానికి అవసరమైన సి విటమిన్‌లో అధిక శాతం లభిస్తుంది. అంతేగాక కివీ పండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఉండి చర్మం పాలిపోకుండా, ముడుతలు పడకుండా కాపాడుతుంది. పచ్చి కివీ ముక్కలు తినడం ద్వారా గానీ, లేదంటే నేరుగా చర్మానికి రాసుకోవడం ద్వారా గానీ ఈ ప్రయోజనాన్ని పొందవచ్చు.

**2. అదుపులోకి బ్లడ్ ప్రెషర్**

ప్రస్తుతం ఈ భూమ్మీద లక్షలాది మంది ప్రజలు అధిక రక్తపోటు సమస్యతో బాధపడుతున్నారు. వారికి కివీ ఫ్రూట్ ఒక వరం లాంటిది. ఎందుకంటే కివీ పండులో పొటాషియం కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఈ పొటాషియం రక్తపోటును అదుపులో ఉంచడానికి తోడ్పడుతుంది. అంతేగాక రక్తపోటు కారణంగా వచ్చే పక్షవాతం, టైప్-2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**3. జీర్ణశక్తి పెరుగుదల**

కివీ పండు జీర్ణశక్తికి కూడా బాగా పనిచేస్తుంది. ప్రతి 100 గ్రాముల కివీ పండులో 3 గ్రాముల ఫైబర్ ఉంటుంది. అంతేగాక ప్రతిరోజూ మానవ శరీరానికి అవసరమైన ఫైబర్‌లో 12 శాతం అందుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఈ ఫైబర్‌లు సునాయాసమైన, ఆరోగ్యకరమైన జీర్ణశక్తికి దోహదం చేస్తాయి. కివీ పండులో ఎంజైమ్‌లను కరిగించే ప్రొటీన్ ఉంటుంది. దాంతో ఎంజైమ్‌లు అత్యంత వేగంగా అమైనో ఆసిడ్స్‌గా మారుతాయి.

**4. ఆరోగ్యకరమైన నిద్ర**

కివీ పండులో సెరటోనిన్ వంటి నిద్రకు ఉపకరించే పదార్థాలు ఉన్నాయి. అందువల్ల తరచూ కివీ పండు తినేవారికి హాయిగా నిద్ర పడుతుంది. నిద్రలేమి సమస్యతో బాధపడేవారికి ఈ పండు మంచి మేలు చేస్తుంది. కివీ పండులోని పదార్థాలు సహజసిద్ధమైన నిద్రకు తోడ్పడుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

**5. రోగనిరోధక శక్తి పెంపు**

ముందే చెప్పుకున్నట్టుగా సి విటమిన్‌కు కివీ పండు ఒక మంచి వనరుగా ఉంటుంది. ఈ విటమిన్ రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో కూడా బాగా పనిచేస్తుంది. దీనిలోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ క్రమబద్ధీకరణకు తోడ్పడుతాయి. ఫ్రీ రాడికల్స్ వల్ల శరీరానికి నష్టం జరగకుండా కివీ పండ్లు కాపాడుతాయి.

**6. పటిష్టమైన ఎముకలు**

ఎముక పుష్టి ప్రస్తావన వచ్చినప్పుడు మనకు కివీ పండు అనేది అసలు స్ఫురణకే రాదు. కానీ వాస్తవానికి కివీ పండులో ఎముకలను బలోపేతం చేసే ఫోలేట్ ఉంటుంది. ఈ ఫోలేట్ ఎముక నిర్మాణానికి తోడ్పుడుతుంది. ఎముకల గట్టి తనానికి కివీలోని విటమిన్ కే కూడా బాగా ఉపకరిస్తుంది. అందుకే గర్భిణిల డైట్‌లో కివీ పండును చేర్చడం చాలా ముఖ్యం.

# రాగులతో బరువు తగ్గించుకోండిలా?

రాగులని ఫింగర్ మిల్లెట్స్ అని కూడా ఉన్నారు. ఇందులో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. మిల్లెట్స్ని తీసుకుంటే రక్తంలో చక్కెరస్థాయిలు తగ్గించడం నుంచి బరువు తగ్గడం, గుండె ఆరోగ్యం వరకూ చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. రాగులని మొలకెత్తించి తినడం వల్ల ఎన్నో హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ముఖ్యంగా, ఎముకలు, బ్రెయిన్ డెవలప్మెంట్‌లో కూడా హెల్ప్ చేస్తాయి. మొలకెత్తిన రాగులని తీసుకుంటే ఇమ్యూనిటీ పెరుగుతుంది. ఎవరైనా మిల్లెట్స్‌ని ఆహారంగా తీసుకుంటే వారికి పోషకాలు లభిస్తాయి.



**మిల్లెట్స్‌లోని పోషకాలు..**

మిల్లెట్స్‌లో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇందులో ఫైబర్, కాల్షియం, కార్బోహైడ్రేట్స్, విటమిన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా ఎండాకాలంలో రాగులు తినడం మంచిది. వీటిలోని శీతలీకరణ గుణం వేసవి తాపాన్ని చల్లబరుస్తుంది. అలాగే ఇది షుగర్ ఉన్నవారికి బెస్ట్ ఫుడ్. దీని వల్ల రక్తంలో చక్కెరని కంట్రోల్ చేయడం సాధ్యమవుతుంది.

**రాగి జావ స్పెషల్**

**బ్లడ్ షుగర్ లెవల్స్..**

షుగర్ ఉన్నవారికి రాగుల మొలకలు ఓ వరమనం చెప్పొచ్చు. ఇందులో పాలిఫెనాల్స్, డైటరీ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. కాబట్టి, ఇది షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేయడంలో మరింత ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. రాగుల్లోని పీచు రక్తంలో చక్కెర శోషణని నెమ్మదిస్తుంది. దీంతో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. కాబట్టి, కచ్చితంగా షుగర్ ఉన్నవారు రాగి మొలకల్ని తింటే షుగర్ కంట్రోల్ అవుతుంది.



**బరువు తగ్గడం..**

మొలకెత్తిన రాగుల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది వెయిట్‌లాస్‌కి మేలు చేస్తుంది. ఈ మొలకలు తీసుకోవడం వల్ల కడుపు నిండుగా ఉంటుంది. దీంతో కేలరీలని తగ్గిస్తాం. అతిగా తినరు. దీంతో బరువు తగ్గుతారు. పోషకాలు కూడా శరీరానికి అందుతాయి.

**రక్తహీనత దూరం..**

మొలకెత్తిన రాగుల్ని తీసుకుంటే రక్తహీనత సమస్య దూరమవుతుంది. రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సాయపడుతుంది. మిల్లెట్స్‌ని ఆహారంలో చేర్చుకోవచ్చు. రక్త ప్రసరణ పెరుగుతుంది. దీంతో పాటు ఐరెన్ లెవల్స్ పెరిగి రక్తహీనత దూరమవుతుంది. ఇది మీ బాడీని హెల్దీగా, శక్తివంతంగా చేస్తుంది.

**కొలెస్ట్రాల్ తగ్గడం..**

హై కొలెస్ట్రాల్ స్థాయిలను కంట్రోల్ చేయడంలో స్ప్రౌటెడ్ మిల్లెట్స్ చాలా బాగా పనిచేస్తాయి. రెగ్యులర్‌గా రాగుల మొలకల్ని తీసుకుంటే కొలెస్ట్రాల్ కంట్రోల్ అవుతుంది. ఎందుకంటే, ఇందులో అమైనో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి లివర్ ఫ్యాట్‌ని తగ్గించి, గుండె ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి. అమైనో యాసిడ్స్ కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడంలో సాయపడతాయి. దీంతో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

**మిల్లెట్స్ స్మూతీ..**

**పోషకాలు, రిఫ్రెష్ స్మూతీ కోసం మొలకెత్తిన రాగులని ఇష్టమైన పండ్లు, పెరుగు, కొద్దిగా తేనెతో కలిపి స్మూతీలా చేసుకుని తాగండి.**

**సలాడ్ : మొలకెత్తిన మిల్లెట్స్‌ని తాజా కూరగాయలు, ఆకుకూరలతో కలపి హెల్దీ సలాడ్‌లా తయారుచేసుకోవచ్చు.**

**ఇడ్లీ దోశ : వీటితో చక్కగా ఇడ్లీ, దోశల్లా తయారు చేసుకుని తినొచ్చు. దీని వల్ల మిల్లెట్స్‌లోని హెల్దీ బెనిఫిట్స్ అందుతాయి.**

**జీర్ణక్రియకి మేలు..**

ఎండాకాలంలో జీర్ణవ్యవస్థ మందగించి గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి వంటి సమస్యలు వస్తాయి. వేయించిన ఆహార పదార్థాలు, హెవీ ఫుడ్ తీసుకున్న తర్వాత గ్యాస్, అసిడిటీ, కడుపునొప్పి సమస్యలొస్తాయి. దీనికోసం మీరు బ్రేక్‌ఫాస్ట్‌లో మొలకెత్తిన మిల్లెట్స్ తీసుకుంటే జీర్ణవ్యవస్థ బలోపేతం అవుతుంది. దీని వల్ల జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. రాగి మొలకల్లో ఎక్కువ ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇది జీర్ణక్రియని ప్రోత్సహించి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది.

**ఎలా వాడొచ్చు..**

మీ డైట్‌లో మొలకెత్తిన రాగులని వాడడం చాలా ఈజీ. దీనిని సలాడ్స్, స్మూతీల్లా చేసుకోవచ్చు. బ్రేక్‌పాస్ట్‌లో యాడ్ చేయొచ్చు.

**గంజి..**

ఈ మొలకల్ని మీరు నీరు, పాలతో ఉడికించి పంచదార, చిటికెడు ఉప్పు కలిపి తీసుకోవచ్చు. మీకు ఇష్టమైతే పండ్లు, డ్రై ఫ్రూట్స్ యాడ్ చేయొచ్చు.

## ఈ ఆయుర్వేదిక చిట్కాతో 30 రోజుల్లోనే

# శరీరంలోని కొలెస్ట్రాల్ మాయం



శరీరంలో కొలెస్ట్రాల్ ఏర్పడకుండా ఉండేందుకు ఎన్నో మార్గాలున్నాయి. ఆయుర్వేద వైద్యం అనేది ఒక పురాతన వైద్య విధానం. వేదాల్లో ఎన్నో సమస్యలకు పరిష్కారాలు కూడా ఉన్నాయి. కాకపోతే త్వరిత గతిన ఆరోగ్య సమస్యలకు పరిష్కారాలను పొందాలన్న ఆశతో ఎక్కువ మంది అల్లోపతి వైద్యాన్ని ఆశ్రయిస్తుంటారు. అల్లోపతితో పోలిస్తే ఆయుర్వేదానికి సంబంధించిన ఏ మందులు తీసుకున్నా సరే సైడ్ ఎఫెక్ట్స్ తక్కువగా వస్తాయి. ఆయుర్వేదంలో కొలెస్ట్రాల్ శరీరంలో పేరుకుపోకుండా ఒక సింపుల్ చిట్కా ఉంది. భోజనానికి ముందు ప్రతిరోజు ఒక స్పూన్ అల్లం పొడిలో చిటికెడు రాతి ఉప్పును వేసి కలుపుకుని తింటే ఎంతో మంచిది. లేదా దానిని నీటిలో కలుపుకుని తాగినా మంచి ఫలితం ఉంటుంది. భోజనానికి ముందు ఇది తీసుకుంటే శరీరంలో కొలెస్ట్రాల్ ఏర్పడకుండా అడ్డుకుంటుంది. కడుపు ఉబ్బరాన్ని కూడా తగ్గించడంతో పాటు మెరుగైన జీర్ణక్రియను అందిస్తుంది. రాతి ఉప్పు అంటే శుద్ధి చేయని ఉప్పులో పొటాషియం, మెగ్నీషియం, కాల్షియం అధికంగా ఉంటాయి. ఇవి ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి. అంతే కాకుండా మొత్తం జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. అల్లంలో కూడా ఎన్నో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు సంబంధించిన చిన్న చిన్న సమస్యలను కూడా తగ్గిస్తాయి. అల్లంలో జింజరాల్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అల్లం రక్తంలోని మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది రాతి ఉప్పులోని ముఖ్యమైన ఖనిజాలతో కలిస్తే కొలెస్ట్రాల్‌ను సమర్థవంతంగా అడ్డుకుంటుంది. కాబట్టి రాతి ఉప్పు, అల్లం పొడిని వేసి ప్రతి రోజు భోజనానికి ముందు తినడం అలవాటు చేసుకోండి. ఇలా తినడం కాస్త కష్టంగానే ఉంటుంది. అలాంటప్పుడు కాస్త గోరు వెచ్చని నీటిలో ఈ మిశ్రమాన్ని కలిపి తాగితే మంచి ఫలితం ఉంటుంది. అల్లం, రాతి ఉప్పు కలిపి తీసుకోవడం వల్ల పేగుల్లో గ్యాస్టిక్ ఏర్పడడం తగ్గుతుంది. జీర్ణక్రియ లక్షణాలు కూడా బాగా మెరుగుపడతాయి. జీర్ణ రసాలు కూడా ఉత్పత్తి అవుతాయి. పొట్టలోని ఆమ్లాలు అన్నీ సమతుల్యం అవుతాయి. ఇది పోషకాలను బాగా గ్రహిస్తుంది. ప్రతి భోజనానికి 15 నిమిషాల ముందు గోరువెచ్చని నీటిలో ఒక స్పూన్ అల్లం పొడి, చిటికెడు రాతిపొడి వేసి బాగా కలుపుకుని ఆ నీటిని తాగేయాలి. ఇలా తాగిన 20 నిమిషాల తర్వాత భోజనాన్ని తినాలి. ఇలా చేస్తే 30 రోజుల్లోనే మీకు మంచి ఫలితాలు కనిపిస్తుంది. అంతే కాకుండా మీ శరీరంలోని కొలెస్ట్రాల్ కూడా తగ్గుతుంది.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com